బొంబాయిలో జరిగిన అఖిలభారత కరువుభత్తెం బోనసు కాన్ఫరెన్సు రూపొందించిన 11 సూత్రాలపై మనరాష్ట్ర (ఎ.పి.టి యు.సి) కార్మికసంఘాలు నడుపుతూవున్న ఉద్యమాన్ని రాష్ట్రప్రభుత్వం ఖాతరు చేయకపోవడం గురించి చర్చించుటకుగాను—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

For not wiping off the unemployment problem in the State.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment Rs. 100/-

త్రైపాక్షిక ఒప్పందాలు, కేంద్ర రాష్ట్రప్రభుత్వ చట్టాలను ప్రభుత్వం తమ రాళ్లల్లో అమలు జరుపకపోవటం గురించి చర్చించుటకుగాను—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

For not extending the Bus route on Pulivendala

(పులివెందుల – దొరిగిల్లు) Dorigillu Road in Cuddapah District.

To reduce the allotment of Rs, 35,50,000 for Labour and Employment by Rs. 100/-

Failure to pay compensations ordered in D. Dis. No. H 2-45716-61 dated 22-3-1963 by the Commission to Workman's Compensations, Andhra Pradesh to one Shaik Habibunnisa, native of Gudivada since 1961.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/.

ఎ. కె మిక్స్-వరంగల్-ఫ్యాక్టరీలో ప్రసూతి సౌకర్యచట్టం అమలు జర్పకపోవటం గురించి చర్చించుటకుగాన —

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To protest against the failure of the Govt in arranging payment of compensation to the victims of cilicosis in mica mines in time.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

ఎప్లాయిమెంటు స్టేట్ ఇన్సూరెన్సు ఆక్ట్ సెక్షన్ 10-ఎ ప్రకారం లోకల్ కమిటీలను ఏర్పరచకపోవటం గురించి చర్చించటానికిగాను—

The cut motions were negatived

Mr. Speaker :— The question is :

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To criticise the attitude of the Govt. in not providing sufficient staff for implementing the minimum wages act for agricultural labourers

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

1960 నుండి ఎ. కె. మిల్స్ కార్మికులకు ప్రావిడెంటుఫండ్ సభ్యులకు ఇవ్వవలసినవాన్ని అందచేయడంలో విలంబన జరుగుతున్నదాన్ని చర్చించడానికిగాను—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

ఆజంజాహిమిల్సు కార్మికులను 900 మందిని రిట్రెంచ్‌మెంటు చేసినదాన్ని చర్చించటానికిగాను—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

కనీస వేతనాలచట్టం విడి పరిశ్రమలలో అమలుజరుపకపోవటం గురించి చర్చించుటకుగాను—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-.

To protest against the failure of the Govt. in implementing the payment of wages act to mica miners with regards timely payment on fixed dates.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

For the failure of the Govt. to pay compensation of Rs. 453/- to P. Jayaramaiah Mica Mine Works, of Nellore District vide W. C Act 76/59.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Govt. to settle Provident Fund to Sri Mangalapudi Buddaiah Mica Mine Worker, Nellore District.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Govt. to settle Provident Fund to (1) Sri S. K. Martan Sahib Mica Mine Worker of Nellore District.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

కార్మికుల వేతనములు నూటికి 25 పాళ్ళు పెంచకుండుటయేకాక వారికి న్యాయముగా రావలసిన బోనస్ సెలవులు, విద్య, వైద్య, ప్రావిడెంటుఫండు, గృహవసతులు కల్పించుటలోను వారికి అనుకూలముగా ట్రిబ్యునల్స్‌చే ఇవ్వబడిన అవార్డులను అమలు పరచుటలోను విఫలమగుచున్న ప్రభుత్వ విధానమును నిరసించుటకు—

The cut motions were negatived

Mr. Speaker: The question is:—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs 100/-

నెల్లూరు జిల్లాలో మైకాగని కార్మికులకు మేనేజిమెంటువారు తెలియజేసిన తేదీన తప్పనిసరిగా జీతాలు చెల్లించే ఏర్పాట్లు చేయుటలో ప్రభుత్వము విఫలమగుచున్నందుకు—

To reduce the allotment of Rs 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Govt. to settle the Provident Fund application of Sri M. Subbarayudu A. P. No. 338/232, Nellore District.

To reduce the allotment of Rs 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Govt. abnormal delays for payment of compensation to Mica Workers suffering from Silicans diseases.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Govt for the Abnormal delay of the Govt. to recover an amount of Rs. 1,200/- due to the Mica Workers from the managements of Kalyanarama Mica Mine, Seetharama Mica Mine, Sri Rama Mica Mine and Srinivasa Mica Mine of Nellore District

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

For the Failure of the Government to provide equal wages for equal work for both men and women.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Govt. enquire into the matter of irregular payment made to Sri Narsa Subbaiah by the Srinivas Karpan Mica Mine management Rs. 550/- instead of Rs. 1196/- case No. 89/60.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Govt. to settle Provident Fund to Sri Sanaga Chinnayya Mica Mine Worker, Nellore District

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

To urge on Government to settle the provident fund application of P. Lakshanamma A.P No. 326/70 Nityakalyana Mica Mine – Nellore Dist.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

నెల్లూరు జిల్లాలో మైకాగని కార్మికులను రిక్రూటుమెంటు చేసినపుడు సీనియారిటీ ప్రకారము ఏర్పడిన కాళీలలో మరలా వుద్యోగము కల్పించమని కోరుటకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. /100/-

నెల్లూరు జిల్లాలోని, మైకాగని కార్మికుల జీతాలు, నూటికి నూరుపాళ్ళు పెంచకవున్న ప్రభుత్వ విధానమును విరసించుటకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని మైకాగని కార్మికులకు లాభనష్టాల నిమిత్తం లేకుండా, సంవత్సరమును ఒకనెల జీతము, బోనస్ క్రింద చెల్లించుటకు తగుచర్యలు తీసుకొనని, ప్రభుత్వ విధానమును నిరసించుటకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

కార్మికులకు ఇండ్లవసతి కల్పించుటకు కేంద్రమువారిచ్చు సహాయమును పూర్తిగా తీసుకొని రాష్ట్రప్రభుత్వమువారు కార్మికులకు వసతి చూపుటలో జాప్యము చేయుచున్నందులకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

For the failure of the Govt. to implement the Awards passed in favour of works.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/.

కార్మికులు కర్మాగారములలో పనిచేయుచు చనిపోయినపుడు, అంగహీన మైనపుడు, ప్రమాదమైన దెబ్బ తగిలినపుడు వారికి ఇచ్చు నష్టపరిహారమును ఇచ్చు టలో జాప్యము చేయుచున్నందులకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని మైకాగని కార్మికులకు 1959 వ సంవత్సరము మైన్ యాక్టు అమెండ్ మెంటు ప్రకారము లీవ్ విత్ వేజెస్ ప్రకారం కొరవ రోజులకు జీతములు చెల్లించాలని కోరుటకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment Rs.100/-

నెల్లూరు జిల్లాలోని మైకాగని కార్మికులు ఖుష్చేసి పని చేయలేక నిలబడి పోయినపుడు వారికి గ్రాట్యుటీ యివ్వవలసినది అని ప్రభుత్వము ఒక ఆదేశము చేయమని కోరుటకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని మైకాగని కార్మికులకు కనీస వేతనాల చట్టప్రకారము వారంలో 6 రోజులు పనిచేసిన కార్మికులకు ఒకరోజు జీతముమీద సెలవు కట్టి వ్వాలి అని కోరుటకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని మైకాగని కార్మికులకు సిలికాస్ ఖుష్తో బాధపడే కార్మికులను జిల్లా మెడికల్ బోర్డువారు పరీక్ష చేసినందుకు రూ 82—లు చెల్లించ మని మెడికల్ బోర్డువారు కోరుతున్నారు. సదరు ఫీజును రద్దుచేయాలి లేక ప్రభుత్వంగాని, వెల్ ఫేర్ పంపువారు గాని చెల్లించాలి.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని మైకాగని కార్మికులకు రాజీ అవార్డు ప్రకారం కార్మికులకు చెల్లించవలసిన గ్రైన్ అలవెన్స్ డబ్బును 1960 జూన్ నుంచి యిప్పటివరకు చెల్లించుటకుగాను ప్రభుత్వము తగు కృషిచేయనందుకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/—

నెల్లూరు జిల్లాలో మైకాగని కార్మికులకు ల్యాండు రెవిన్యూ రికవరీ ఆక్టు క్రింద జిల్లా కలెక్టరువారిని వసూలుచేయమన్న నష్టపరిహారపు మొత్తములను వసూలుచేసి వెంటనే చనిపోయినవారి కుటుంబాలకు నష్టపరిహారము చెల్లించుటలో జరుగుచున్న తీరని జాప్యమును నిరసించుటకు—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/—

For the abnormal delay of the Govt. to pay compensation of Rs. 2016/—to Sri K Penchelaiah mica mine worker, of Nellore District vide case No. 10/59.

To reduce the allotment of Rs 35,50,000 for Labour and for Employment by Rs. 100/—

For the failure of the Govt. to pay compensation of Rs. 735/- to K. Lakshmaiah Mica Worker, (Vide case No. W. C. Act 171/59).

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/—

For the abnormal delay of the Govt to pay compensation to Srimathi Gunjee Penchalamma. silicosis disaase, mica mine worker, vide case No. 154/59, (Nellore District).

To reduce the allotment of Rs 35,50,000 for Labour and Employment by Rs 100/—

For the failure of the Govt. to pay compensation to the Silicosis desease Mica mine Worker, Sri G. China Venkataiah (Vide case No. 877/60), Nellore District.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs. 100/—

To urge the Govt for spending the amount collected from vehicles taxes to the repairs of the Road itself.

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs 100/—

ఐ యన్. టి యు. సి. యూనియన్లు ప్రయోజనాలను కాపాడుటకై అవసర్య మార్గాలను చేపట్టినందుకు—

To reduce the allotment of Rs. 35.50,000 for Labour and Employment by Rs 100/—

రాష్ట్రంలో గోల్డుకంట్రోల్ ఆర్డరువల్ల నిరుద్యోగులైన స్వర్ణకారులను ఆదరలమెక్కిస్తామని వూరిస్తూ వారి బ్రతుకుకై కావలసిన కనీస అవసరాలనైనా ఈనాటికీ ప్రభుత్వం తీర్చనందిని—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs 100/—

అన్ ఎంప్లాయ్‌మెంటు, అండర్ ఎంప్లాయిమెంటు, అన్ని వర్గాలలోనూ, అహర్నిశలూ, అమితంగా అవరోధాలు లేకుండా, అభివృద్ధిచెందిస్తూ వున్నందుకు గాను—

To reduce the allotment of Rs. 35,50,000 for Labour and Employment by Rs 100/—

రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు నిర్ణయింపబడిన కనీస వేతనాలను అమలుపరచుటకు గట్టిగా పూనుకోనందున—

To reduce the allotment of Rs. 35,50,000 for Lobour and Employment by Rs. 100/—

నిజామాబాదులో 18 రోజులుగా 40 వేలమంది బీడీ కార్మికులు సాగిస్తున్న సమ్మెగురించి చర్చించటానికిగాను—

The cut motions were negatived.

Mr. Speaker:— I shall now put the main demand to vote.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 35,50,000 under Demand No XXVI — Labour and Employment."

The motion was adopted and the Grant made

Demand No VIII — State Legislature Rs. 31,53,200/-

Demana No IX — Heads of State, Ministers and Headquarters Staff Rs. 2,77,11,000/-

Sri K Brahmananda Reddy — Mr. Speaker, Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 31,53,200 under Demand No. VIII - State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs. 2,77,11,000 under Demand No IX - Heads of State, Ministers and Headquarters Staff."

Mr Speaker:— Motion moved.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి—అధ్యక్షా, నిన్ననే ఒక †నోట్ ఈ విషయముపై సర్క్యులేట్ చేయడం జరిగింది కనుక, యిప్పుడు నేను ఏమీ సైము తీసుకోకుండా, రిప్లయి చెప్పేటప్పుడుమాత్రం కొంతసైము తీసుకోవాలనుకుంటున్నాను.

Sri A. Sarveswara Rao.— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 31,53,200 for State Legislature, by Rs. 100/-

స్టేట్ లెజిస్లేచర్ డిపార్టుమెంటును ప్రత్యేకంగాను, స్వతంత్రంగానూ, నిర్మించనందుకు—

Sri T. K. R. Sarma:— Sir, I beg to move:

† Vide Appendix

To reduce the allotment of Rs. 31,53,200 for State Legislature by Rs 100/-

To Urge the Government to make the Legislature Secretariat independent and responsible to the Speaker.

Sri V Visveswara Rao :— Sir, I beg to move .

To reduce the allotment of Rs. 31,53,200 for State Legislature, by Rs 100/-

Legislature Secretariat కు separate కావలెను.

Sri Bh Nagabhushana Rao :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 31,53,200 for State Legislature, by Rs 100/-

Discussing about the travelling facilities to the members.

Mr Speaker :— Cut Motions moved.

DEMAND No IX—HEADS OF STATE, MINISTERS AND HEAD QUARTERS STAFF —Rs. 2,77,11,000.

Sri Bh Nagabhushan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Head quarters Staff by Rs. 100/-

To discuss about the selection of judges in the state by a written test similar to the I. A S. tests.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Head quarters Staff by Rs. 100/-

Discussing about the Policy of Government in releasing the well behaved prisoners in their long terms of jail period.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs. 100/-

Discussing about the abnormal delays in the offices of the District headquarters.

To discuss about the policy of the Government in respect of controlled commodities at district level.

To reduce the allotment of Rs 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs. 100/-

To discuss about the policy of Government in the matter of unemployment among the weaker classes.

To discuss about the unwieldy staff at Head quarters even after decentralisation.

Sri S. Vemayya:— Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters Staff by Rs. 100/-

For the failure of the Government to recruit the scheduled castes candidates in all cadres in which there is no proper representation.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs. 100/-

For the failure of the Government to appoint a Harijan member to the P. S C., as it is vacant for a long long.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs. 100/-

For the failure of the Goverinment to cut down Top heavy expenditure in the state.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs. 100/-

To Express dissatisfaction for the abnormal delays and malpractice at the top level administration.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs. 100/-

To express dissatisfaction for the recommendation of the Two man committee and orders passed thereon, as it does not satisfy the service conditions of the N G. Os in the State.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Head quarters staff by Rs. 100/-

For the failure of the Government to control the prices of Food grains and of the essential commodities to be within the reach of the common man,

Sri T. K. R. Sarma:— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Head quarters staff by Rs. 100/-

To Urge the Ministers to avoid unnecessary tours for opening ceremonies inauguration functions and receiving civic address.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters Staff by Rs. 100/-

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచురుకుగా జరుగుటకు, బాదుపు ఉప్యమ దృష్ట్యానూ, మంత్రులు రాష్ట్ర, జిల్లాస్థాయిలలో జరుగు కాన్ఫరెన్సుల ప్రారం భోత్సవ వగైరా కార్యక్రమాలకు మాత్రమే హాజరు కావలసిన అవసరాన్ని పది లతుల అంచనాపై గల ప్రాజెక్టులకు మాత్రమే పునాదిరాళ్ళు, మూలరాళ్ళు వేయాల్సిన అవసరాన్ని గురించి చర్చించుటకుగాను—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs 100/-

ప్రభుత్వోద్యోగులను వెన్నుంటుతూనేవున్న కాన్ఫిడెన్షియల్ పైళ్ళ పద్ధతిని రద్దుచేయనందుకూ, అగ్ని, వరద, వగైరా బాధితులకు సహాయం నిమి త్తం పొందు పరచిన ఇజ్జాకుటుంబసాటి రూల్సును మార్చనందుకూ, ప్రభుత్వశాఖ అన్ని స్థాయిలలోనూ ప్రవేశపెట్టనందుకూ, పదోపై సరి భర్తీలో రిజర్వేషన్ పోస్టులో వంపడగిన

టూర్ ప్రోగ్రాంలను అధికారులు అనవసరంగా, దుబారాగా, ఎక్కువ ఖర్చుతో, అదనపు పోస్టేజితో, ఎన్వలెప్సులో పంపుతూవున్ననూ ఆ చర్యను ప్రభుత్వం అరికట్ట నందున—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs. 100/-

ప్రజాహిత కార్యక్రమమైన సత్యాగ్రహ ఉద్యమాన్ని, సత్యాగ్రహులను గురించి ప్రభుత్వాధినేతలు చులకనగా మాట్లాడుతూ వున్నందుకుగానూ—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Head quarters staff by Rs. 100/-

ప్రభుత్వ నిర్వహణ సాఫీగా, సున్నితంగా, మృదువుగా జరుగుటకుగాను మంత్రిమండలిలో కనీసం నగం సంఖ్యలోనైనా ఆడమంత్రులు వుండాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించనందున—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state; Ministers and Headquarters staff by Rs. 100/-

ప్రజల సంరక్షణ కార్యక్రమాలు తక్కువగానూ మంత్రుల సంచార కార్యక్రమాలు ఎక్కువగానూ వున్నందున—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/-

ప్రణాళిక, పెట్టుబడులు లేకుండానే పరిపాలనలో పెరుగుతూవున్న అవినీతి, బంధుప్రీతి, కులతత్వాలను అరికట్టుటలో ప్రభుత్వం విఫలత చెందుతూ వున్నందుకు—

V. Visweswara Rao :- Sir, I beg to move :

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/-

1. ప్రభుత్వ నిర్వహణంలో అనాటికానాడు పెరిగిపోతున్న జాగును అరికట్టుటకు చర్యలు తీసుకోకపోవుటను గురించి.

2. మీటింగులలో కాలహరణమంతా గావించుతూ, పని నిర్వహణలో అతి జాగును పెంపొందించుటను గురించి—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/-

నెల్లూరు జిల్లాలో బస్సు జాతీయకరణ చేయాలనే నిర్ణయంను అమలు పర్చుటలో జరుగు జాప్యంను గురించి—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/-

1. బై ఎలెక్షనులలో మంత్రులు ప్రభుత్వ వాహనాలపై తిరుగుతూ ఎన్నికల ప్రచారం గావించుటను గురించి

2. మంత్రులు ఎన్నికల ప్రచారంచేస్తూ ప్రభుత్వ ధనంనుండి టి.ఎ. మరియు డి ఎ డ్రా చేయుటను గురించి

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/-

మినిమమ్ పేస్కేల్ రూ. 100ను అన్ని ప్రభుత్వ డిపార్టుమెంటులకు అన్వయించకపోవుటను గురించి—

పెరుగుతున్న ధరల సూచిక ననుసరించి జీతభత్యములను పెంచుటకు అవసర చర్యలు తీసుకోనందులకు—

Mr. Speaker :- Cut Motions moved.

(Pause)

Mr. Speaker :— Discussion on Demands No. VIII and IX will be taken up tomorrow.

I now call upon the Minister for Agriculture to move the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1964.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH AGRICULTURAL UNIVERSITY (AMENDMENT) BILL, 1964.

The Minister for Agriculture (*Sri A. Balarami Reddi*) :- Sir, I beg to move :

"That the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1964, be read a first time"

Sri Vavilala Gopalakrishnayya — Sir, I rise on a point of Order. It has not been circulated.

Sri A. Balarami Reddy :— It has already been circulated, Sir.

Sri Vavilala Gopalakrishnayya :— It has not been circulated.

Mr Speaker :— They are being distributed now.

Sri Vavilala Gopalakrishnayya :— How can it be? It must be given when the Bill is moved.

Mr. Speaker :— Copies are being supplied.

Sri Vavilala Gopalakrishnayya :— Only a copy was supplied when leave for introduction was taken. Bills are not expected to be on the notice board.

Mr Speaker :— It is said that they are being distributed.

Sri Vavilala Gopalakrishnayya .— There is no Bill to discuss. We are expected to discuss the bill the contents of which we are not aware, bill copies are not given and only notice is given.

Mr Speaker:— We will see that they are given.

శ్రీ వి. సుందరయ్య :— ఆ practice మాకే మంచిది. 3 రోజులనుంచి Notice Board దగ్గర యిస్తున్నారు. Bills అన్నీకూడా Table మీద పెట్టడం, సభ్యులు తీసుకోవడం practice గా వుంది. అట్లాఅయితే గొడవలేకుండా వుంటుంది. కొన్నిరోజులిక్కడ, కొన్నిరోజులక్కడ యివ్వడం ఎందుకు? ఇక్కడ ఒక annexure పెట్టారు. 4 పేజీల annexure పెట్టినప్పుడు ఒకపేజీ బిల్లు ఎందుకు పెట్టలేకపోయారో అర్థం కావడంలేదు.

Mr. Speaker :— Very good. I will see that they are all distributed.

శ్రీ టి. కె ఆర్. శర్మ :— Counter దగ్గర యిచ్చినదికూడ annexure to the Andhra Pradesh Agriculture university (ammedment) Bill కాని బిల్లులేదు బిల్లు ఎక్కడా యివ్వలేదు.

శ్రీ వి. సుందరయ్య :— నిన్న మొన్న printed Bill distribute చేశారు. ఈవేళ annexure Table మీద పెట్టారు. Table మీద పెట్టి తీసుకో నేవాళ్ళు తీసుకుంటారు. చిన్నచిన్న విషయాలలో irregularities లేకుండా చేసుకోవచ్చు కదా !

Mr. Speaker :— They are being distributed. Practically, there won't be any difference between this and the other one. You can go ahead and then by the time it comes up again for second reading, we will send all the copies.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మీరు సరే అంటే మాకు అభ్యంతరం లేదు కాని మేం యిచ్చింది పడుతూము

Mr. Speaker : Motion moved. (Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1964, be read a first time."

The motion was adopted.

Sri A Balarami Reddy .— Sir, I beg to move :

"That the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1964, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr. Speaker – Motion moved.

శ్రీ వి సుందరయ్య —మంత్రిగారు ఊరికే లేచి Regional Committees పంపించమంటే House ముందున్న బిల్లు రీజినలుకమిటీకి పంపించడానికి వీలులేదు. Business Advisory Committee లో అంగీకరించినదేమంటే..... శాసన సభలో అనుమతి తీసుకొన్న బిల్లులో వైస్-ఛాన్సలరుకు యిష్టం వచ్చిన officerను వేసుకోడానికి, చేసుకోడానికి వీలికాదు. కేవలం ఒకకమిటీ courses నిర్ణయించడానికి కమిటీలు వగైరా వేయడానికి యివ్వడున్నదాంట్లో అధికారంలేదు.

కాబట్టి కమిటీలు వేయడానికి మాత్రమే అధికారం తీసుకుంటాము అన్నారు. ఆ విధంగా amendment కూడ యిచ్చారు. The Bill be referred to the Regional Committee అంటూ దానితోపాటు you should move the amendment to the Bill and the Bill as amended shoulg go to the Regional Committee. ముందు రీజినలు కమిటీకి పంపించాలని తీసుకుంటే యీ amendment ఉపయోగం లేకుండా వుంటుంది.

(శ్రీ ఎ. బలరామిరెడ్డి — Second reading లో amendment కూడ pass చేయవచ్చు.

(శ్రీ పి. సుందరయ్య :— Amendment move చేయకపోతే ఎట్లా pass చేస్తారు ?

The Bill as is introduced on that you are taking to the Regional Committee.

Mr. SPeaker:— The amendment Bill, as amended, it comes to that. Is it not?

Sri P. Sundarayya:— Yes, Sir.

Mr. Speaker:— You have agreed in the Business Advisory Committee.

Sri A. Balarami Reddy:— Yes, Sir, I have agreed for that amendment.

Mr. Speaker:— You give notice of that amendment.

Sri A. Balarami Reddy:— I have already given, Sir.

Mr. Speaker:— He has given notice of an amendment

Sri P. Sundarayya:— When is that amendment coming up? He has to say that the Bill, as amended, should be amended "I am moving the Government amendment to the Bill" and the Bill, as amended, should go to the Regional Committee.

Sri A. Balarami Reddy:— You can amend it after it comes back.

Sri P. Sundarayya:— No, Sir. We do not want to send this Bill, as it is, to the Regional Committee and the Regional Committee would criticise us for not doing our job and other things; on that they proceed and then we cannot change there and then. It has to go to the Governor and all kinds of things.

Sri A. Balarama Reddy:— But you can amend the Bill when it comes before you for Second Reading.

Sri P. Sundarayya:— How?

Mr. Speaker:— Mr. Sundarayya, there is this difficulty. Now, if this Bill is to be amended, it has to be again published and circulated to the members. So, there is this difficulty, and then we cannot go ahead with this Bill. So, after this is referred to the Regional Committee and when it comes up for second reading before the House, he will move the amendment and the amendment will be carried.

Sri P. Sundarayya:— Can I take it, Sir, that this amendment will be passed by the Regional Committee?

Mr Speaker:— They might do it It is left to them.

Sri P. Sundarayya:— But Government must give an assurance on behalf of the Regional Committee that they are going to fight in the Regional Committee that this amendment be accepted by the Regional Committee.

Regional Committee వున్నది వున్నట్లుగానే pass చేస్తుంది అనకండి.

Any member of the Regional Committee can raise it: this is a substantial amendment; this should be referred to the Governor; this House has no right to do it; this has to be referred to the Governor.

Mr. Speaker:— We shall see later on. ఆ గొడవంతా ఎందుకు?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి:— అక్కడే move చేసి accept చేయిస్తాము.

Mr Speaker:— At this stage, if it has to be amended, it has got to be published again and then copies—

(శ్రీ వి. సుందరయ్య – Bill move చేశారనుకోండి. Regional committee కి పంపించడానికి amendment పెట్టడానికి లేదా?

Under which rule he says before it goes to the Regional Committee, no amendment can be proposed here? All that the constitution of the Regional Committee says is that Bills connected with Agriculture or these things should be referred to the Regional Committee.

Sri A. Balarami Reddy:— I will move the amendment in the Regional Committee and get it passed. There is no difficulty.

Sri P Sundarayya:— Then it is a different matter. If that assurance is there, it is all right.

Mr Speaker:— Have you received copies, Mr. Gopalakrishnayya? They are being circulated to all the members.

The question is:

"That the Andra Pradesh Agricultural University (Amendment) Bill, 1964, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

The motion was adopted.

Short discussion on Matters of Urgent Public Importance under Rule 70

re:- the accumulation of huge stocks of tobacco for want of purchases at Reasonable Rates.

(శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెద్దతూరుపాడు):—అధ్యక్షా, ఇందులో అచ్చులో ఒక పొరపాటు జరిగింది

Discussion on the accumulation of huge stocks of tobacco for want of purchases at reasonable rates.

అని వుండాలి. లేకపోతే మా ఉద్దేశానికే భంగం అవుతోంది. ఈ గంట చర్చనీయాంశం చాల ప్రధానమైనది. గత కొలది నెలలనుంచి అనేకవిధాలుగా

మన రాష్ట్రప్రభుత్వదృష్టికి వచ్చింది. అప్పటినుంచీ ప్రభుత్వం శీఘ్రంగా [illegible] విషయం అందరికి తెలిసినదే. అయినప్పటికి అత్యవసర పరిస్థితులలో చిన్న [illegible] రైతాంగం పొగాకు అమ్మకం లేక చాల సంయోభస్థితిలో వున్నారు. [illegible] లేక గిట్టుబాటుధర లేక బాలాల్లో, పాకల్లో stock పెట్టుకొని అయోమయ స్థితిలో వున్నారు గత 15-20 రోజులనుంచీ ఆంధ్రదేశంలో ప్రముఖ [illegible]— ఆంధ్రపత్రిక, విశాలాంధ్ర, జ్యోతి— సంపాదకీయాలు కూడ [illegible] దృష్టికి ఆందోళన రూపంగా వచ్చింది. ప్రభుత్వం శరవేగంతో, [illegible] ఆలకించి ప్రయత్నం చేస్తోంది. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యాన వ్యవసాయశాఖ మంత్రి ఇంకా కొందరు రైతాంగం కలిసి ఢిల్లీవెళ్ళి, అక్కడ కేంద్ర వ్యవసాయ మంత్రితో, International Trade మంత్రి శ్రీ మనూభాయి షాగారితో, ఆర్థిక మంత్రిగారితో మాట్లాడారు. మన పార్లమెంటు సభ్యుల నందరినీ సమీకరించి యీ సమస్యను కేంద్రప్రభుత్వం దృష్టికి తేవలసిందిగా ముఖ్యమంత్రిగారు విజ్ఞప్తి చేశారు. కేంద్రప్రభుత్వంకూడ ఆలోచనలో వున్నది. కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని చర్య తీసుకొనేలోపలే రైతాంగానికి నష్టం కలుగుతుందని నా ఉద్దేశం. ఇప్పటికే మధ్యదళారీలుగా వున్నవారు బాగుపడేటట్లుగా వున్నది. రైతు సరుకు నిలవ పెట్టడానికీ, ఆర్థికంగా తట్టుకోడానికి అవకాశం లేదుకనుక అమ్మకే యిష్టంవచ్చిన ధరకు కొంటున్నారు. ఈ సంవత్సరం దాదాపు 80 వేల టన్నుల పొగాకుఉత్పత్తి జరిగివుంటుందని మాఅంచనా. (Mr.Dy. Speaker in the chair) U. K. కి export చేయడానికి, సిగరెట్ ఫ్యాక్టరీలకు 15 వేల టన్నులు, రష్యాకు 25వేల టన్నులు, జపానుకు 8వేల టన్నులు, west Germany కి వేయిటన్నులు, యుగోస్లావికియాకు 2వేల టన్నులు మొత్తం 60వేల టన్నుల tobacco కొనుగోలు జరిగింది

Export అవకాశంలేని చిన్నడీలర్లవద్ద 25, 30వేల టన్నులు ఉంటుంది. కొనే దిక్కులేకుండా రైతువద్ద కనీసం అయిదువేల టన్నులు అయినా నిలువ ఉంటుందని ఈరోజువరకు నా అంచనా. వ్యవసాయ శాఖామాత్యులు ఎంతో శ్రద్ధతో సానుభూతితో ప్రతిరోజు ఢిల్లీలోని మన ప్రతినిధులతో రోజూ సంభాషిస్తున్నారు. ఢిల్లీ వెళ్ళివచ్చిన తరువాతకూడా, దానికి మనం తాత్కాలికమైన పద్ధతి కాకుండా శాశ్వతమైన పరిష్కారం వెదకాలి. భారతదేశంలో పండే మొత్తం పొగాకులో 95% ఆంధ్రదేశంలోను, ముఖ్యంగా కోస్తాజిల్లాలైన గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలో పండించుకుంటున్నాము. దీనికి శాశ్వత రక్షణ, పరిష్కారం

రైతులకు ఇవ్వవలసిన బాధ్యత మనపైఉంది ఇపుడు తీసుకునే తాత్కాలిక చర్య లతోబాటు వచ్చేపంటకైనా ఎటువంటి అనుమానం, అపోహ, భయం లేకుండా ఎంతో కృషిచేసి తగిన కట్టుదిట్టాలు చేయవలసిన బాధ్యత ఉంది. దానికి నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. అయితే పొగాకు వ్యాపారం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది ఇందులో కేంద్రప్రభుత్వంవారు సృష్టించిన మూడు, ఏజెన్సీలున్నాయి. ఒకటి ఇండియన్ సెంట్రల్ టొబాకో కమిటీ, రెండవది Export Promotion Council — మూడవది స్టేట్ ట్రేడింగ్ కార్పరేషన్ ఈ మూడు సంస్థలలో ఒకదానికి ఒకదానికి సమన్వయం కాని సహకారం కాని సంబంధంలేని ఘటనచేత పొగాకు వ్యాపారానికి తీరని అపకారం, నష్టం జరుగుతోంది. తద్వారా రైతాంగం చాలా కష్టపడుతున్నారు. ఈ మూడింటిని సమన్వయం చేయడమో, లేదా రాష్ట్రప్రభుత్వమే బాధ్యత వహించి టొబాకో బోర్డు అనేది సృష్టించుకోవాలి. మనకందరకు తెలుసు. Essential Commodities Act క్రింద Ware Housing Corporation క్రింద వ్యవసాయ శాఖా మాత్యులు ఎంతోశ్రద్ధతో ప్రకటన చేస్తూనేఉన్నారు. అన్నింటికంటె టొబాకో బోర్డు అనేదివుంటే మనం ప్రత్యేకమైన కృషి కేంద్రీకరించి రైతాంగానికి ఉప కారం చేయగలమనే ధైర్యం నాకు ఉంది ఆంధ్రదేశంలో ప్రధానంగా పొగాకు ఉత్పత్తి ఉందికాబట్టి హైదరాబాదులోనే టొబాకోబోర్డు ప్రధానకేంద్రం ఉంచి ఎప్పటికప్పుడు మనం ఈ సమస్యను పరిశీలించుకుంటూ ఉండాలి. ఉదాహరణకు టీబోర్డు ఉంది, కాఫీబోర్డు ఉన్నది, అనేక బోర్డులున్నాయి. ఆ సమస్యలను అప్పటి కప్పుడు పరిష్కారం చేసుకోడానికి వాటికి రకణలు ఎన్నోఉన్నాయి. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం పట్టుపట్టి కేంద్రప్రభుత్వాన్ని వప్పించి ఆంధ్రరాజధానిలో టొబాకో బోర్డును ఒకటి సృష్టించడానికి వత్తిడి తీసుకురావాలి ఇదివరకే చాలా మంది సభ్యులు చెప్పారు. పొగాకు ఎగుమతి వ్యాపారంలో maximum and minimum rates ప్రభుత్వం fix చేసారు. కాని దానివల్ల లాభం రైతాంగానికి గిట్టడంలేదు. వ్యాపారంలో ఖర్చులుపోను, వడ్డీలుపోను సాధ్యమైనంతవరకు రైతాంగానికి మనం నిర్ణయించే maximum and minimum rates లభిస్తే రైతాంగానికి హామీగా ఉంటుంది, రకణగా ఉంటుందనేది రెండవ సూచన. ప్రధానమైన సమస్య — పండే పొగాకులో 50% high grades; మిగతాది low grades, ఎవరువచ్చి తీసుకున్నా high grades పనికిరాదు, low grades కావాలి అని షరతులు వెడుతున్నారు పొగాకులో high grades కు ఒకవిత్తనం, low

grades కు ఒకవిత్తనంలేదు ఈ పంట climatic conditionsవల్ల ఉంటుంది. ఇంకా తెగుళ్లు అనేకరకాలు బాధలున్నాయి. కాబట్టి పండించినదాంట్లో ఒక రకమైన దానిని వృధా చేయలేము కనుక అన్నీ proportionate గా తీసుకోవడానికి trade ఒప్పందంలో భారత ప్రభుత్వం పట్టుబట్ల వహించి అక్కడనే నెగ్రోషియేట్ చేయడం జరిగింది. ఇపుడు 16, 17% high grades తీసుకోవడం, మిగతాది low grades తీసుకోవడం జరుగుతూంది. మిగిలిన high grades కు సరియైన ధరవచ్చేటట్లు చూడవలసి ఉంటుంది. మరొకదానికి అవకాశం ఇస్తున్నాను రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ శాఖామాత్యులు ware housing facilities కలుగజేయడానికి పూనుకుని కొంతవరకు పనిచేసారు, చేస్తున్నారు. వారిని నిజంగా అభినందిస్తున్నాను, ఆంధ్ర రైతాంగంవారిని అభినందిస్తూనని నా ఉద్దేశం. పొగాకు సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకోవడానికి రాష్ట్రప్రభుత్వం కొందరు పెద్దలను విదేశాలకు పంపించి ఎక్కడెక్కడ మార్కెట్లు ఉన్నాయో పరిశీలించి మనకు సరియైనధర వస్తుందో లేదో చూడడానికి విజిలన్సు ఆఫీసరును రాష్ట్రప్రభుత్వం తన స్వంత బాధ్యతతో నియమించి మార్కెట్లు పరిశీలన చేయించాలని కోరుతున్నాను. ఉదాహరణకు చెబుతున్నాను. మైసూరు ప్రభుత్వం sandalwood మార్కెటు రేటు విషయమై కేంద్రప్రభుత్వ బాధ్యత లేకుండా తామే విజిలెన్సు ఆఫీసరు అనండి, క్రెడిక్ కమిషనర్ అనండి, పేరు ఏదైనా ఒకరిని విదేశాలకు పంపి శాశ్వత పరిష్కారానికి కొన్ని సూచనలు చేయడానికి స్వంత బాధ్యతతో వ్యవహరించారు. Exports లో అనుభవం కలిగినవారిని ఒకరినో ఇద్దరినో పంపించి పొగాకు మార్కెట్లను పరిశీలించడానికి మనప్రభుత్వం స్వయంగా పూనుకోవాలని నా విన్నపం. అంతేకాకుండా ఈ సంవత్సరం పొగాకు చాలా నష్టదాయకంగా తయారైనది. వ్యవసాయ కార్యకలాపాలకు ఎకరానికి అయిదు వందలైనా ఖర్చుచేయాలి. ఎకరానికి 150, 200 కంటె ఎక్కువ అమ్మకం అయేటట్లులేదు. ఎకరానికి మూడువందలు రైతు నష్టపడుతున్నాడంటే శాశ్వతంగానైనా రైతుకు కొంత రక్షణ కల్పించడానికి వారి బాధలలో మనం కొంత పంచుకొని ఉపశమనం కలుగజేయడానికి క్రొత్తగా ఈ పంటవేసిన సత్తెనపల్లి, నరసరావుపేట తాలూకాలలోను మిగిలిన ప్రాంతాలలోను పొగాకు పంటవేసిన భూమికైనా సిస్ రిమిషన్ ప్రకటించాలని అంతవరకైన రైతాంగానికి సహాయం చేయాలని వ్యవసాయ శాఖామాత్యులమ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ — అధ్యక్షా, ఈ విషయమై ఈ సమావేశంలోనే చాలా దీర్ఘంగా చర్చ జరిగింది మొన్న మంత్రిగారు చెపుతూ ఇప్పుడున్న పరిస్థితి కొంత బాగుపడిందని అన్నారు. కాని ఈ రోజునకూడా ఆరేడు వేల టన్నులవరకు రైతుల వద్ద ఏదో ఆశతో పెట్టుకున్న stocks వున్నాయి Export orders లేని చిన్న కంపెనీల దగ్గర దాదాపు 5 – 10 వేల టన్నులు నిలువవుంది Orders వున్న exporters రైతులవద్ద high grades percentage తగ్గించి తీసుకోవడంవల్ల surplus గా వున్న high grade పొగాకు మిగిలివున్నది. దీనికంతకూ ఏదో ఒకరకంగా relief ఇవ్వకపోతే ఈ సంవత్సరం వ్యాపారం దెబ్బతినడమేకాదు, రైతాంగం, మనకువున్న Commercial crop. వ్యవసాయం దెబ్బతినే ప్రమాదం వుంది. దానిని ప్రభుత్వం serious గా దృష్టిలో పెట్టుకోవాలి భవిష్యత్తులో permanent solution కంటె ఈ సంవత్సరం ఈ దెబ్బతింటే ఆంధ్రలోవుండే మొత్తం commercial crop economy ని రైతాంగాన్ని upset చేసినట్లవుతుంది. ఇది foreign exchange earner అని central excise లో ఎక్కువ ఖాటా వస్తుందనేదికూడా serious గా consider చేయాలి. ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తోంది. Ware housing కు సంబంధించిన సవరణలు తెస్తున్నారు దానినిబట్టి ఎవరైనా ware housing corporation కు పోయినట్లయితే అక్కడవున్న నిలువనుబట్టి ప్రభుత్వం 60, 70% అప్పు ఇవ్వడం జరుగవచ్చును. కాని రైతులకుండే పెద్దభయం ఏమంటే, అప్పుఇస్తారు, పొగాకు పెట్టుకుంటారు, పిరీడ్ అయిపోయిన తరువాత డబ్బు కట్టాలంటే ఏంట అమ్మకం కావాలికదా !

పొగాకు అక్కడ పెట్టి కట్టమంటే ఎక్కడ కడతారు? పొగాకు అమ్మితేనే గాని కట్టకలిగే స్థితిలేదు. కాబట్టి మీరు యిచ్చినాగాని మళ్ళీ జప్తు చేసి ఉన్న ఆస్థి తీసుకొనిపోయే ప్రమాదం రాకుండా ఏమి జాగ్రత్త పడ్డారనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి Essential Commodity Actను సవరణ చేస్తారని కేంద్రప్రభుత్వానికి ఆలోచన ఉన్నట్లుగా ఉంది. దానిని కన్‌కరెంటు లిస్టులో చేర్చి పొగాకును కూడా Essential Commodity Act క్రింద తీసుకొని ప్రొక్యూరు చేసే బాధ్యత కేంద్రప్రభుత్వం సహకారంతో రాష్ట్రప్రభుత్వం చేయడానికి ప్రయత్నం చేసి మినిమం ధరకి కొని export చేయడానికి pack చేయించి re-drying చేయించి సిద్ధం చేయించిన తరువాత తగినటువంటి ఆర్డర్సు సంపాదించి, తరువాత ఈ సంవత్సరం కాకపోతే next yearకి అయినా అమ్ముకోవచ్చు. అమ్ముకొన

డానికి ప్రొక్యూరుచేసి పని చేయాలి. దాచుకొనడానికి godown చూపించినంత మాత్రాన సహాయపడదు కేంద్రప్రభుత్వంతో సంప్రదించేటప్పుడు ప్రభుత్వం ఈ సంగతి దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. S. T. C. రెండు వేల టన్నులు ఆదవంగా కొనబోతున్నది. Directగా రైతుదగ్గరనుంచి కొనడంలో మొన్న మంత్రిగారు చెప్పింది ఏమంటే మాకు re-dryingకి packingకి gradingకి కావలసిన సౌకర్యాలు లేవుకదా, కొని ఏమిచేస్తాం అన్నారు. ఒక సదుపాయం ఉంది. చాలమందికి godowns గాని వారికిఉన్న workersగాని సొంత stuff చేసుకొనలేని పరిస్థితులలో ఖాళీగా చాలా ఉన్నాయి. కమీషన్ బేసిస్ మీదవారిచేత packing, grading యివన్నీ చేయించిన తరువాత వాటిని తీసుకోడానికి పరకమైన యిబ్బంది లేదు Minimum Commission యిచ్చిచేయించడానికి అవకాశం ఉన్నప్పుడు సదుపాయాలు లేవనేసాకుచెప్పి డైరెక్టుగా కొనడం మాననక్కరలేదు. చిన్న క్రెడర్లకు relief యిచ్చి డైరెక్టుగా కొనడానికి S. T. C.కి అవకాశం ఉంది అది పరిశీలించాలి. State Trading Corporation ఆ విషయం discuss చేయాలని అడుగుతున్నాను. Immediate need అన్నప్పుడు వెంటనే stuffను కొంటో రెండు కొట్లో అయినప్పటికీ కేంద్రంగాని రాష్ట్రంగాని ఆ డబ్బు రైతులకు చెల్లించి stuffను విడుదల చేయడానికి ప్రభుత్వం బాధ్యత వహించకపోతే economy upset అయే ప్రమాదం ఉంది. సీరియస్‌గా తీసుకొని immediate steps తీసుకొని futureకి దెబ్బ తగులకుండా ఉండే పరిస్థితిలో చేయవలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను. పర్మనెంటు సొల్యూషనుకి ఇప్పటినుంచే ఆలోచించాలి. గత సంవత్సరం Call attention motion యిచ్చినప్పుడు సీరియస్‌గా తీసుకోకపోవడం వల్ల ఈ సంవత్సరం crisis వచ్చింది. ఇప్పటినుంచి steps తీసుకోకపోతే చివరకు చేతులు కాలినతరువాత ఆకులు పట్టుకొన్నట్లవుతుంది. కనుక ముందుగా జాగ్రత్త పడాలని మనవి చేస్తున్నాను మొట్ట మొదట మనస్టేటుగవర్నమెంటుగాని సెంట్రల్ గవర్నమెంటుగాని మార్కెట్టులో అన్నీ పరిశీలించి long term agreements యితర దేశాలతో చేసుకోవాలి. ఏ క్వాలిటీ అవసరమో తెలుసుకున్న తరువాత long term agreement చేసుకున్న తరువాత రైతాంగంలోకి వచ్చి, ఈ stuff quality ఇంతింత కావాలని picture యిస్తే అప్పుడు రైతుకూడా దానినిబట్టి కొంతవరకు adjust కావడానికి అవకాశం ఉంటుంది. Crop pattern అనుగుణంగా చేసుకొనడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే ఈ సంవత్సరం ధర ఉంటే ముందు సంవత్సరం ఎక్కువ వేస్తాడో వేయడో తెలియదు, నమ్మకంలేదు.

Spontaneity కి వదిలిపెట్టకుండా long term agreement చేసుకుని మార్కెట్టు పాజిబిలిటీ చూసి ఆ information ప్రభుత్వం తప్పనిసరిగా రైతాంగానికి అందించే పరిస్థితిలో ఉండాలి గ్రేడింగు మాత్రం లెక్కలేనన్ని ఇరవయ్యో, ముప్పయ్యో ఉన్నాయి గ్రేడింగుకి కొలతబద్ధ బరామీటరు ఉందా అంటే ఏమీ లేదు కంటితో చూచి నిర్ణయించేది 25 రకాలు. చీకటిలో ఒకరకంగా కనబడుతుంది. కొంచెం వెలుతురులో ఒకరకంగా కనబడుతుంది, ఉజ్జాయింపుగా వేసే గ్రేడ్సు ఇన్ని పెట్టడం కంటే standard grades అయిదుకో నాలుగుకో దింపి ఈ గ్రేడుకి ఇంతఅని minimum prices నిర్ణయించి ప్రొక్యూరుచేస్తే రైతులు ఆవిధముగా పండించడానికి వీలుంటుంది. స్టేటు గ్రేడింగు కార్పొరేషను మొట్ట మొదట మార్కెట్టులో ప్రవేశించాలి గ్రేడింగు పద్ధతి మార్చడానికి దీర్ఘంగా పరిశీలించాలి growersకి Cooperative Societies తప్పనిసరిగా encourage చేస్తామని హామీ యిచ్చారు. 51, 52 పూర్వం నుంచి ప్రయత్నం జరుగుతోంది. Growers Cooperative Societies కావలసిన క్రెడిటు encourageచేస్తే రైతులకు relief ఉంటుంది కోఆపరేటివు సొసైటీలను encourage చేసేదానిలో trading sections dominate చేయకుండా రైతుల ఇంటరెస్టు కాపాడి జాగ్రత్త వహించి గ్రోయర్స్ కోఆపరేటివు సొసైటీలను ఎన్‌కరేజి చేయటము మరొకటి, ఫారిన్ మార్కెట్‌లో చేసిన అగ్రిమెంటులో పెద్దనష్టం జరుగుతోంది వారుచేసిన గ్రేడింగు పెర్సంటేజి చాలా అన్యాయంగా ఉంది మంచిక్వాలిటీ పొగాకు పండించాలని కరపత్రాలు వేస్తారు. ఏమంటే మన పొగాకు క్వాలిటీ రొడీషియాతో సరిపోదు, మిడిల్ ఈస్ట్ కంట్రీస్‌తో సరిపోదు, క్వాలిటీ పెంచాలి. మంచిపొగాకు పండించాలని చెబితే ఆవిధముగా పండించిన తరువాత హైగ్రేడు అక్కరలేదు మధ్యరకం, లోగ్రేడు కావాలి. లోగ్రేడు 81% యిస్తే 19% హైగ్రేడు తీసుకుంటామనే వాదన తీసుకువస్తున్నారు. అందుకని హైగ్రేడు పర్సంటేజి మాత్రం పెంచాలి యూనిఫారంగా అందరికీ ఆర్డర్సువచ్చేట్టు చూడాలి. ఒకరికిadvantageఉంది. మరొకరికిdisadvantageఉండే పద్ధతికాకుండా హైగ్రేడు పర్సంటేజి ఎక్కువచేస్తేతప్ప మంచిగ్రేడ్సుపోయి నాసిరకం పండించవలసినదిగా రైతులకు విజ్ఞప్తిచేయవలసి వస్తుంది, అందుకని ఈదుర్గతి పోవడానికి లోతుగా పరిశీలించాలి దానిగురించి ఇప్పటినుంచే ప్రారంభించి detailed report తెప్పించుకుని నిర్ణయం చేసుకుని కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంముందు తీసుకొనవలసిన steps గురించి జాగ్రత్తపడాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, పొగాకు సమస్య 1964 సంవత్సరంలో ఒకసారి వస్తే చాలా serious crisis వచ్చి సెంట్రల్ గవర్నమెంటు కూడా క్రిందికి దిగి పొగాకు సమస్య తెలియదు అనుకోవడం కాని మొదలగు ఇతర దేశాలకు రాయబారాలు పంపించడం గ్రేడు పొగాకు అమ్మించే ప్రయత్నం జరిగింది. ఈ సంవత్సరం అటువంటి దురదృష్ట స్థితి వచ్చింది. మంచి గ్రేడు పండిస్తే మాకు లో గ్రేడ్స్ కావాలని అంటున్నారు. పొగాకు ఎగుమతికాని చోట లో గ్రేడ్సు పనికిరావు అంటున్నారు. రెండింటికీ వైరుధ్యం ఉంది. మంచి గ్రేడు తయారుచేస్తే లో గ్రేడు అంటారు. కొనవయ్యా అంటే అంతరంగాలలో లో గ్రేడు కావాలంటారు. I.L.T.D కంపెనీ చేతిలో monopoly ఉన్నవాళ్లని ఈ చిక్కు వస్తుంది ఇదివరకు ఇతర దేశాలలో లాభానికి అవకాశంలేని పరిస్థితిలో ఏదిగా కొంతయినా కొనడం జరిగింది. పొగాకు world monopoly చేతిలోకి వచ్చిన తరువాత ఇతర దేశాలలో లాభాలు పెంచుగా సంపాదించుకోవచ్చు ననుక ధరలు తగ్గించవచ్చునని చూస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో కొనడం మానేశారు. వారు మానేసిన తరువాత ఇతర కొనేవారు లేకపోతే గోల్డన్ టొబాకో గాని, నేషనల్ టొబాకో గాని, private concerns గాని రంగంలోకి వచ్చారు. ఎప్పుడైతే చాలా ఆందోళన చేస్తున్నామో అప్పుడు ప్రభుత్వం కదిలింది. కేంద్రం దగ్గరకి S.T.C దగ్గరకి ఎప్పుడైతే కదిలారో వెంటనే business people ఇదిopportunityగనుకత క్కువధరకు కొనేస్తే ఎటూ వారు కొంటారు. కనుక తప్పకుండా లాభం వస్తుంది. చేయవలసిందల్లా కాస్త invest చేయడమేనని తక్కువ ధరలకు కొనేస్తారు. గ్రేడ్సు నిర్ణయించేది హైగ్రేడుని లో గ్రేడుగా నిర్ణయిస్తారు పంట సరిగా రానందున కొన్నిచోట్ల cure చేయడానికి వీలులేకుంటే sun cure చేయడం ప్రారంభిస్తున్నారు. sun cure చేసినవి కొనం అంటున్నాడు. క్రిందటి సంవత్సరం sun cure చేసినవాటికి highest ధర యిచ్చి ఎక్కడ ఉందని వెతుక్కుని కొనుక్కుపోయారు. మీరు పేకేజి చేస్తే కొంటాం అంటారు. పేకేజి కంపెనీస్ చేసుకోవలసినది. లేదనుకి ఇచ్చే డబ్బు తగ్గించుకోవడానికి విధిలేక తక్కువకి యిస్తారని ఇన్ని కండిషన్సు పెడుతున్నారు. రైతాంగం పేకేజి చేసి సిస్టం ప్రకారం dryingకూడా చేసియిమ్మంటున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం కదిలినందుకు అభినందించాలి. కాని మనం ఎవరికి సహాయం యివ్వాలనుకుంటున్నామో వారు అణగారిపోయే పరిస్థితి ఉంది. ఎందువల్ల S.T.C కదలడంలేదు. నిస్సహాయ స్థితిలో ఉన్నామంటున్నారు. వారికి దూరదృష్టి లేకపోవడం వల్ల ఈ పరిస్థితి

వచ్చింది T.T K గారు మొదట ఫైనాన్స్ మినిస్టర్ గా రాగా రఘురామయ్యగారు గుంటూరుజిల్లావారు కనుక పొగాకు సమస్య అర్థం చేసుకుని నా constituency లో ఎవరి ఇంటికిపోయినా పొగాకువాసన తప్ప రెండవది ఏమీలేదని చెప్పినప్పుడు గవర్న మెంటు కన్నుతెరచి క్రిందికివచ్చి ఆలోచించి పొగాకు ఈదేశంలో ఉందా అని అడి గారు. మరల పొగాకును మరచిపోయారు. రాష్ట్రానికివచ్చే ఆదాయం చాలాపు 80కోట్ల వరకు Excise duty వస్తుంది రైతాంగానికి 60 కోట్లు మాత్రమే వస్తుంది. గుంటూరుజిల్లా, మళ్ళీ కంభం, గిద్దలూరు, కర్నూలు జిల్లాలో extend అవుతున్నది. ఖమ్మం జిల్లాకు extend అవుతోంది. పొగాకు వేయడము మానివేయండని అంటున్నారు. మానివేయాలని చెప్పిన మంత్రులే తరువాత foreign exchange వచ్చే విధాలలో ఒకటి ఇది. అందువల్ల పొగాకును వేయండి అని ఇంకొకవైపు నుంచి ప్రోత్సహిస్తున్నారు ప్రత్యేక డిపార్టుమెంటును పెట్టి ప్రోత్సహిస్తున్నారు- Fertilisers ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. ఒక ప్రక్కన ఇలా ప్రోత్సహిస్తూ వేయనక్కరలేదని అంటే ఎట్లా కుదురుతుంది ? దీనిని control చేయలేము. అమ్మకానికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి బోర్డువుండాలి 2లక్షలో 3లక్షలో కేంద్రము ఇస్తుందని ఎప్పుడూ చెబుతున్నారు కాని ఇచ్చినట్లు కన్పిం చదు ఇక చిన్న దుకాణదారులు వున్నారు I.L T D కంపెనీకి 3, 4 డిపోలు వున్నవి. ఒక డిపోలో కొంచే ఇంకొకచోట కొనము అని అంటారు ఆ ఏరియా అంతా monopolise చేస్తారు అక్కడ కొనకపోతే ఈ చిన్న దుకాణదారులు ఎక్కడికి పోవాలి. రెండవ కంపెనీ వస్తుందా అంటే రాదు. గిద్దలూరు తాలూ కాలో రెండవ కంపెనీ లేదు. సత్తెనపల్లి, గుంటూరులలో 5, 6 కంపెనీలు వున్నవి. ఈ చిన్న కంపెనీల వారు డబ్బును తరువాత ఇస్తాము అని అంటారు తీసుకొని వచ్చిన పొగాకును రైతులు ఇంటికి తీసుకొనిపోలేక ఆ ఇచ్చిన 25% తీసుకొంటు న్నారు ఆ కంపెనీలు మిగిలిన 75% తరువాత ఇస్తాము అని అంటారు. రైతులు తమకు కావలసిన వస్తువులను ఎక్కువ ఖరీదుకు కొనుక్కోవాలి బంగారము తాకట్టుపెట్టి ఈ పంటను వేస్తున్నారు ఇది ఒక gambling లా వుంది. మనము ఇచ్చే relief పైన వారి బ్రతుకు ఆధారపడివుంది Planned economy ని observe చేయవలసి వుంది ఇంతవరకు కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలను rich districts అంటున్నాము. అవి బీదస్థితికి తయారయ్యే పరిస్థితి పర్వడుతున్నదని

మనవి చేస్తున్నాను. S.T C. ద్వారా గాని మరొక రకముగా గాని రైతులకు సహాయపడాలి చేయిదాటిన తరువాత ఏమిచేసిన ఉపయోగము వుండదు. అందువల్ల తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం — అధ్యక్షా, 1953లో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు సెంట్రల్ గవర్నమెంటు excise dutyని తొలగించి ఖరీదు తగ్గించి, విదేశాలలో అమ్ముడుపోయే ఏర్పాట్లు చేసుకోవడము జరిగింది మిత్రులు ప్రస్తుత పరిస్థితులను గురించి చెప్పారు ఈ విధముగా ఏ సంవత్సరానికా సంవత్సరము adhoc arrangements జరుగుతున్నవి. ఏదయినా long term arrangement చేయాలని చెప్పారు చెప్పడములో incidentalగా ఒక బోర్డును ఏర్పాటుచేస్తే బాగుంటుంది అన్నారు ఆ ideaని develop చేస్తున్నాను. మంత్రిగారు ప్రత్యేకంగా వినాలని కోరుతున్నాను ఈ బోర్డును form చేయడము చాలమంచిది. ఇప్పుడున్న టీ బోర్డు, కాఫీ బోర్డు ఒక బోర్డుకాదు ఇప్పుడు పొగాకు తీసెర్చి కమిటీ వుంది. టీ బోర్డు, కాఫీ బోర్డు ఏ మోస్తరుగా వుందో ఆ మోస్తరుగా తీసుకోవాలి కాఫీబోర్డు సంగతి నాకు తెలుసును కాబట్టి మనవిచేస్తాను. 15, 20 సంవత్సరాలు కాఫీకి కూడ marketing difficulties వచ్చిన తరువాత కాఫీ బోర్డు అనేది నిర్మాణము చేశారు. పదార్థము ఉత్పత్తి అయ్యేవరకు ప్రొడ్యూసర్ది బాధ్యత. ఉత్పత్తిఅయి పైకి తీసివేసిన తరువాత అది బోర్డుశాలూకు ఆస్తి అవుతుంది కాఫీబోర్డు దానిని marketing చేస్తుంది. పదార్థాన్ని పైకితీసిన తరువాత అగ్రికల్చరిస్టుకు ఏ విధమైన పూచిలేదు. బోర్డుశాలూకు డిపోలు చాల వుంటాయి. curing works కాఫీ బోర్డు వారే start చేయించారు curing, processing, quality అన్నికూడ ఆ బోర్డువారే చూసుకొంటారు. ఆ కాఫీబోర్డు యొక్క డిపోలలో ఉత్పత్తిఅయిన పంటను ఇవ్వడము ప్రొడ్యూసర్ ఏ బోర్డు 75% వరకు రైతాంగానికి pay చేస్తుంది రిజర్వుబ్యాంకు, సెంట్రల్ గవర్నమెంటు కొంత advance క్రింద ఇస్తూ వుంటాయి ఈ బోర్డుకు ఒక కమిటీ వుంటుంది ఆ కమిటీ వచ్చి ఏ quality, ఏ grade అనేది నిర్ణయము చేసుకొంటుంది. వాటికి నిర్ణయమైన prices వుంటాయి. ఆ pricesలో 75% ఇస్తూ వుంటుంది. Marketing duty అంతా బోర్డుదే వేలము వేయగా వచ్చిన డబ్బునుంచి ఖర్చు తీసివేసి మిగిలిన డబ్బును ఉత్పత్తిదారునికి అతను ఇచ్చిన సరుకును బట్టి వారికి ఇవ్వవలసిన డబ్బును ఇస్తుంది. దానివల్ల producersకి ఒక విధమైన security వుంటుంది. qualityని improve చేసుకొంటారు. Marketing difficulties లేకపోవడమువల్ల పదార్థము పాడవు

తుందనే భయములేదు. అందువల్ల కాఫీబోర్డు మోడ్రస్తరుగా టొబాకో బోర్డును ఏర్పాటుచేస్తే చాల బాగుంటుందని మనవిచేస్తున్నాను. ప్రస్తుతము short term arrangement చేయాలని చిన్న producers, చిన్న dealers కోరుతున్నారు గవర్నమెంటు దీనిని తీసుకొనే arrangement చేయాలని అన్నారు Warehousing Acts amendment తీసుకొనివచ్చి ఆ ఆక్టు క్రింద పెట్టినట్లయితే గవర్నమెంటు advance ఇవ్వడము చేస్తాము అని అన్నారు ప్రభుత్వము కోరినపద్ధతిలో packageచేసి, augmark వేసి, deliver చేయడానికి రైతులు సిద్ధముగాఉన్నారు. వెంటనే Warehousing Acts amendment తెచ్చి దానిపైన advanceఇవ్వడము చాల అవసరము. తరువాత long term arrangement క్రింద కాఫీబోర్డు మోడ్రస్తరుగా టొబాకో బోర్డును form చేయడానికి యత్నము చేసినట్లయితే చాల సంతోషిస్తాము ఇది ఆంధ్రదేశానికి ముఖ్యమైనeconomic factor 1958లో సెంట్రల్ గవర్నమెంటుకు excise duty వల్ల వచ్చే మొత్తము 30, 35కోట్లు కాని ఈ రోజున సుమారు 95కోట్లు వస్తున్నందువల్ల సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటు ఆలోచించి కొత్త లెజిస్లేషన్ తీసుకొనివచ్చి long term arrangement చేసి stable economyని ఏర్పాటు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ వి విశ్వేశ్వరరావు —అధ్యక్షా, పొగాకు విషయములో పెద్ద crisis వచ్చిన తరువాత ఏమిచేద్దాము అని మాట్లాడడము జరుగుతోంది మిత్రులు చెప్పినట్లుగా 1954, 1955లో పెద్ద ఆందోళన జరిగినపుడు అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న గోపాలరెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డిగారు growers cooperative societyలను ఏర్పాటుచేసి, వాటిద్వారా రైతులకు relief ఇప్పిస్తాము అని, రైతులకు అప్పు ఇప్పిస్తాము అని అనడము, రిజర్వు బ్యాంకునుంచి కొంతమంది వచ్చి ఎలా ఈ సొసైటీలను organise చేయాలని ఆలోచనచేయడము జరిగింది ఆ పని అంతా ఏమి అయింది 7, 8 సంవత్సరాలకే మరచిపోయారా అనే అనుమానము వేస్తున్నది. అది గత చరిత్ర. ఈనాడు ఆందోళన జరుగుతూవుంది రైతులు ఒకప్రక్క క్రుంగిపోతున్నారు. curing అయి పొగాకు చేతికి వచ్చింది ఇంతవరకు ఎక్కువ భాగము కొనేకంపెనీ I L T D ఈ కంపెనీ high gradeని కొంటున్నది. ఈ కంపెనీవారు ప్రతిరైతును 3 4 బేల్సు తీసుకొనిరమ్మని చెబుతున్నారు. రైతులు వందల ఎకరాలలో పొగాకును పండిస్తే, 3, 4 బేల్సును తీసుకొనిరమ్మంటే ఎన్ని రోజులకు అయ్యుకోగలుగుతారు అనే సమస్య వస్తున్నది.

The department produces some documentaries every year. Some of them are produced on its own and some on a cost sharing basis between the Films Division and the department Arrangements have been made to screen all our films along with regular pictures in the theatres all over the State.

A film on "Village Volunteers Force" has been completed during the year and will be screened in all the theatres in the State before April, 1964. Five documentaries on Nalgonda, Nellore, Chittoor, Khammam and Warangal districts are under production. These documentaries are being produced with the collaboration of the Zilla Parishads on cost sharing basis. It is proposed to take up production of six documentaries during 1964-65.

The Government of India have taken up the production of a documentary on 'Kuchipudi" in colour on 50: 50 cost sharing basis with the State Government and the documentary is expected to be completed in 1964-65.

ENCOURAGEMENT TO FILM INDUSTRY.

Government have been feeling for the past some time that the film industry in our State needed encouragement. On the recommendations of the Cabinet Sub-Committee, the Government took the following decisions:—

1. A loan of Rs. 2 ½ lakhs would be given to Shri Sarathi Studios which will be free of interest for one year and

with interest at 5 ½ per cent per annum for the subsequent years on the acceptable security. The loan will be repayable in 5 annual equal instalments.

2. Loans of Rs. 5 lakhs each would be given to two new studios free of interest for the first two years and with interest at 5 1/2 per cent for latter years. The loan would be recoverable in ten half-yearly instalments after the first two years

3. Two hundred acres of land would be acquired for being allotted on payment basis to the Film Industry.

4. An out-right grant of Rs. 50,000 would be made to the Producer of "Padandi Munduku" since the picture deals with a patriotic theme

5. Annual awards will be made to the best films in the following categories and the total expenditure on all the awards be limited to Rs. 50,000 per annum. This will be a permanent feature. The categories are (1) Feature film, (2) Documentary films, (3) Children's films and (4) Educational films.

6. Subsidies may be given to suitable films produced in the State at Rs. 50,000 per film for the next two years.

With the implementation of the decisions mentioned above the Government hope that there will be an all round development of film industry at Hyderabad.

TOURISM.

The Department is also in-charge of development of tourism in this State. The Government of Indio attach great importance for the development of tourism as a means of earner of foreign exchange. To provide Rest-Houses for the tourists an amount of Rs. 7.88 lakhs was provided in the Second Five-Year Plan and an amount of Rs. 14.50 lakhs has

been provided in the Third Five-Year Plan. As the Government of India are willing to offer more financial assistance, it is proposed to make some adjustments by deleting some of the originally proposed schemes and taking up more important schemes. During the current year the scheme for providing facilities to the to the tourists and sight-seers at Osmansagar has been completed. TwoMotor Boats at a cost of Rs. 20,000 for plying at Osmansagar have been provided recently. A luxury bus "Manorama" takes people 6 times a week, round the City and once a week to Nagarjunasagar. For the purpose of giving information to tourists the State is divided into three regions. There is Regional Tourist Information Bureau in each of the three regions of the State, at Warangal, Tirupathi and Visakhapatnam There is a Tourist Information Bureau at the Headquarters also which attends to the convenience of visitors to the Capital and their enquiries and requests for assistance.

NATIONAL DEFENCE.

The Department is also in-charge of the Defence Publicity work. The press was requested to give free space for Defence Publicity advertisements and the local Newspapers contributed free space of 400 inches per month during 1963. A few outside newspapers also agree to charge half their usual rates for Defence Publicity advertisements A large number of display advertisements for contribution to National Defence Fund work was issued by this Department. The Department have encouraged writers for their songs and plays on National Emergency and a special sanction was accorded for remunerating local and mofussil drama troupes to stage plays having relation with National Eemergency. With this view a number of cultural programmes were arranged at different places in the State under a scheme specially drawn up for

utilising the offers of drama parties, etc., which enabled the collection of over a lakh of rupees to the National Defence Fund. Four Telugu plays with defence themes entitled (1) Vandemataram, (2) Aggigundelu, (3) Saribaddusamaram and (4) Thyagabhumi, (5) two compilations of songs entitled (*i*) Sankharavam and (*ii*) Ranabheri as also four 'burrakathas' entitled (*i*) Panchajanyam, (*ii*) Kanuvippu, (*iii*) Chinadroham and (*iv*) Virbharat, written by well known authors, have been published and widely distributed in the State. The Department functions in close co-ordination with Publicity and Propaganda Sub-committee in arranging various cultural programmes.

CIVIL DEFENCE TRAINING INSTITUTE.

(Voted—Rs. 1,09,900.)

A token grant of Rs. 100 each, under Air Raid Precautions and Works fixed in the Budget Estimates for 1964-65 has been provided, to meet expenditure that may be required for implementing Civil Defence measures in vulnerable towns.

The Governmen have sanctioned a new institute called the "Civil Defence Training Institute, Hyderabad" to train the several Civil Defence personnel that will be required for manning the Civil Defence Services and to train officers and staff in emergency relief measures to deal with situations arising out of natural calamities and also the Home Guards in Civil Defence measures on account of the "Emergency" (*Vide* G.O. Ms. No, 439, General Administration (S.C.-B)., dated 10th April 1963). The Additional Inspector-General of Police has been posted as Principal of the Civil Defence Training Institute in addition to his regular duties. The posts of Vice-Principal and Lecturer in fire-fighting and rescue operations have also been filled up. A suitable building to house

the Institute was not readily available and after negotiation with the owner of the building, 'Lal Bagh' in Somajigud was fixed up for the Institution. The downstairs portion of this building is still under the occupation of the Director of Agriculture and he has been requested to shift his office to some other building and hand over the downstairs portion also for holding training classes. The necessary equipment is being purchased and the training classes are to commence from this month. The first batch of trainees is being finalised in consultation with the Secretariat departments and orders will issue very shortly.

EXPANDED NUTRITION PROGRAMME.

The Government of Andhra Pradesh in collaboration with the UNICEF, FAO and DHO are implementing a scheme from 1960–61 entitled "Expanded Nutrition Programme". The scheme envisages to increase the production and consumption of nutritionally valuable foods such as poultry, eggs, fish, fruits and vegetables at village, school and home levels. The Directors of Information and Public Relations is responsible for the public education programme connected with the project. The media adopted for the public education campaign include films, publications, exhibitions and posters. Three films relating to nutritive values of fish, vegetables and poultry and eggs, and the scientific methods of production of the same in villages were produced and are exhibited in all the selected villages. Two booklets one in English and the other in Telugu, were brought out, giving the details of the scheme and responsibilities of the officials and the people in the successful implementation of the scheme. Two posters, *viz.*, leafy vegetables and milk and milk products are under print which are expected to be released shortly.

BURRAKATHA PARTIES.

Burrakatha Parties are functioning in the districts. Stories revolving round plan progress and defence effort in the country with special reference to this State are recited by the Burrakatha Squads.

EXHIBITIONS.

The Department of Information and Public Relations has been organising exhibitions both at district level and State level. The Department has been participating in the Exhibitions organised at All India level.

Mobile Exhibition units are prepared at the Headquarters and are supplied to the District Public Relations Officers in the districts for organising exhibitions at District level and in the villages. During the emergency, special exhibition units were prepared on the Defence preparedness with a stress on the plan schemes to be continued and these were arranged extensively throughout the State. It is proposed to further strengthen the District Exhibition Units and also to organise Exhibitions more frequently to help spread the message throughout the State.

COMMUNITY LISTENING.

Community Radio sets are installed in the villages all over the State and maintained by Information and Public Relations Department. There were only 1,400 Community Radio sets in Andhra region in 1953 and 63 Community Radio sets in Telangana region as on 1st November, 1956.

This Department had installed 7,000 Community Radio sets in the State during Second Five-Year Plan under Central Subsidy Scheme. Five hundred additional Community Radio sets were also installed under State Subsidy Scheme. The

Department is now maintaining 10,000 Community Radio sets in the villages of the State.

Out of the proposed target of 5,000 Community Radio sets for Third Five-Year Plan, Government of India had supplied 2,075 sets between 1961 and 1964. The Government of India have offered 3,500 Community Radio sets for this year, i.e., 1963-64 and 8,000 Community Radio sets for the next two years, briging the total for the Third Five-Year Plan to 13,450 sets. The sets proposed for the installation in the years 1963-64 and 1964-65 are transisterised sets.

The Government have issued orders to reduce the maintenance charges from 1st April, 1964 at the rate of Rs. 90 per set in Andhra region and Rs. 75 per set in Telangana region, irrespective of the fact, whether the set is Mains or Battery operated.

The Department is also in-charge of the maintenance of Audio Visual Equipment in Panchayat Samithi Blocks, Schools and Government Institutions.

L. B. GOVERNMENT HOUSE AND GOVERNMENT GARAGE.

Voted—Rs. 4,38,900.)

The Government House Department has two Guest Houses at Hyderabad under its control, namely, Lake View and Dilkusha Guest Houses, where State Guests and other important personages visiting the State are provided with accommodation, conveyance, *etc.*, during their stay in the State. The expenditure on petrol and oil for the cars garaged at the Guest Houses, is debited to this Head. The entire expenditure for furnishing the residences of Ministers and for holding State functions is also debited to this Head. The expenditure incurred in connection with the visits of Very Important Personages is also debited to this Head.

A. III. AGENT TO THE GOVERNMENT OF ANDHRA PRADESH AT NEW DELHI.

The Government of Andhra Pradesh have appointed a Senior I.A.S Officer as their Agent at New Delhi for the purpose of watching all important matters relating to this Government, for following up action on important subjects initiated by them, and for keeping themselves and their Senior Officers in touch with developments of importance particularly those relating to the Plan Schemes and the visits of important Technical Missions and Foreigners, with a view to secure the maximum possible benefits for the State from the Central Government. The Budget Estimates for 1964-65 in respect of the Agent to the Government of Andhra Pradesh at Delhi is Rs. 60,000 as detailed below :—

		Rs.
1.	Pay of Agent	24,600
2.	Pay of Establishment	14,500
3.	Allowances, *i. e.*, T.A., D.A. and other allowances	9,600
4.	Contingencies	11,300
	Total ...	60,000

K. BRAHMANANDA REDDY,
Chief Minister

నెం. IX డిమాండును శాసనసభలో ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి చేసిన వివరణ

సభాపతి మహోదయా :

నెం IX డిమాండును సభవారి పరిశీలన నిమిత్తం ప్రతిపాదిస్తున్నాను గవర్నరు, ఆయన సిబ్బంది, మంత్రులు సచివాలయ శాఖలు, శాఖాధిపతుల క్రింద వున్న కొన్ని శాఖలు, రాజధానిలో ఉన్న ఇతర అనుబంధ కార్యాలయాలకు గాను అయ్యే ఖర్చుకు ఈ డిమాండు సంబంధించి ఉంటుంది

ప్రభుత్వ కార్యకలాపాలు అన్నింటికి సచివాలయమే ప్రధానకేంద్రం. ప్రభుత్వాధిపతి భారం వహించే ముఖ్యస్థానంకూడా ఇదే. శాసనమండలి ఆమోదించిన రూపంలో విధాన సూత్రాలను వివరించడం, ఆ విధానాలు ఏవిధంగా అమలు జరుగుతున్నాయో గమనిస్తూ వుండడం, రాష్ట్రప్రభుత్వానికి చెందిన కార్యనిర్వాహక శాఖలపై పరిపాలనా సంబంధమైన అజమాయిషి ఏర్పరచడం, ఈ సచివాలయం బాధ్యతై వున్నది. ప్రభుత్వ సంబంధమైన అంతిమ అధికారంకూడా దీనిదే. ప్రభుత్వధనాన్ని పద్ధతిలంగా నిర్వహించడం, ప్రణాళికబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలు ఆమలుజరిగేట్టు చూడడం, రాష్ట్రప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు శీఘ్రంగా అమలు జరిగేట్టు చూడడం—ఇవికూడా సచివాలయం బాధ్యతలే

ఆ యా శాఖల మంత్రులు తమ తమ డిమాండ్లను ప్రతిపాదించేటప్పుడు ఆ యా శాఖలకు సంబంధించిన విధాన సూత్రాలను వివరించగలరు. 1963వ సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తయారుచేసిన రాష్ట్రపరిపాలనా నివేదిక అచ్చులో వున్నది. త్వరలోనే అది గౌరవ సభ్యులకు అందజేయబడుతుంది, 1963లో ప్రభుత్వ కార్యకలాపాలను గురించి ఆ యేడాదిలో సాధించిన ప్రగతిని గురించి ఈ నివేదిక సంగ్రహంగా సమీక్షిస్తున్నది. 1964-65 సంవత్సరానికిగాను సభలో ఇప్పుడు ప్రతిపాదిస్తున్న డిమాండ్లకు ఈ నివేదిక ఒకవిధంగా ప్రాతిపదికగా కూడా ఉపకరిస్తున్నది.

సాధారణ పరిపాలనశాఖ ముఖ్యంగా ఈక్రింది శాఖలనిర్వహణకు బాధ్యత వహిస్తున్నది.

(i) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ పర్వీసు కమిషను

(ii) క్రమశిక్షణా వ్యవహారాల ట్రిబ్యూనలు

(iii) అవినీతి నిరోధక శాఖ.

(iv) పౌరరక్షణ శిక్షణ సంస్థ

(v) సమాచార, పౌరసంబంధాల శాఖ.

(vi) గవర్నమెంటు హౌస్ శాఖ.

(vii) న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ఏజెంటు.

మేజరు పద్దు నెం. 19

రాష్ట్రపతి

గవర్నరు పదవి భారత రాజ్యాంగంలోని 158, 158 పరిచ్ఛేదాల ప్రకారం ఏర్పాటు చేయబడింది గవర్నరు అద్దె చెల్లించ నవసరం లేకుండా నివాసభవనాన్ని ఉపయోగించుకోటానికి, పార్లమెంటు శాసనం ద్వారా నిర్ణయించే వేతనం పొందటానికి ఆయనకు హక్కు వుంటుందని ఈ పరిచ్ఛేదాలలో నిబంధించబడివుంది.

రాష్ట్రపతి 1956 రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 7వ విభాగం ప్రకారం 1957 రాష్ట్రపతి పునర్ వ్యవస్థీకరణ (గవర్నర్ల జీతభత్యాలు, ప్రత్యేకాధికారాలు) ఉత్తర్వులు జారీచేశారు. గవర్నరు, ఆయన సిబ్బంది వైద్యసౌకర్యాలకు ఏర్పాటు చేయవలసివున్న ఖర్చుపద్దులు ఏవేవో ఈ ఉత్తర్వు తెలుపుతున్నది. ఆ పద్దులకోసం 1964-65 బడ్జెటు అంచనాలలో ఈ క్రింద వివరించిన విధంగా కేటాయింపులు జరిగాయి—

		రూ.	
గవర్నరు జీతం	...	45,000	(స్వచ్ఛందంగా తగ్గించుకున్న మొత్తం పోను)
గవర్నరు సచివాలయం సిబ్బంది	...	91,800	
గవర్నరు సిబ్బంది, ఆయన ఇంటి సిబ్బంది	...	1,15,500	
కాంట్రాక్టు అలవెన్సునుంచి ఖర్చు	...	54,000	
పర్యటనల ఖర్చులు లేదా సైడింగులు	...	80,000	
గవర్నరుకు, ఆయన కుటుంబానికి, ఆయన సిబ్బందికి వైద్య సౌకర్యాలు	...	26,000	
వినోద కార్యక్రమాలకు అతిథి సత్కారాలకు ఖర్చు	...	18,000	
	మొత్తం	4,30,300	

1957 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ (గవర్నర్ల అలవెన్సులు, ప్రత్యేక అధికారాల) ఉత్తర్వును పురస్కరించుకొనిన్ని, 1963-64లో అయిన ఖర్చుదృష్ట్యా నున్నూ ఈ ఖర్చు కేటాయింపు చేయబడింది ఆయా రాష్ట్రాల వైశాల్యం, జనాభా మొదలైన అంశాలను బట్టి రాష్ట్రపతి వైన తెలిపిన ఉత్తరువు క్రింద ఈ కేటాయింపులో చాలావాటిని నిర్ణయించడం జరిగింది అందువల్ల రాష్ట్రప్రభుత్వం వీటిని మార్చటానికి వీలుండదు. ఈ ఉత్తరువు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజభవనం విషయంలో చేసిన కేటాయింపులు ఎక్కువగా లేవనే చెప్పాలి. అంతేకాకుండా గవర్నరు స్వచ్ఛందంగా తమ జీతంలోంచి రూ. 21 000ల మొత్తాన్ని వదులుకున్నారు.

ఐ.మంత్రులు

(ఓటు చేసినది రూ. *7,88,900*)

మంత్రులకు, వారిక్రింద పనిచేసే సిబ్బందికీ జీతభత్యాలకయ్యే వ్యయమూ, కంటింజెన్సీ వ్యయమూ ఈ పద్దుక్రింద జరిగిన కేటాయింపులలోకే వస్తాయి.

రాష్ట్ర శాసనమండలి కాలానుగుణంగా నిర్ణయించు ప్రకారం మంత్రులకు జీతభత్యాలు చెల్లించాలని రాజ్యాంగంలోని 164వ పరిచ్ఛేదం నిబంధిస్తున్నది. సవరణ పొందిన జీతాల చెల్లింపు అనర్హతల తొలగింపు చట్టములో మంత్రుల జీతభత్యాల చెల్లింపు విషయమై నిబంధన ఉన్నది. ప్రతిమంత్రివద్దా సూపర్నెంటు హోదాలోగాని, తహసిల్దారు హోదాలోగాని ఉండే ఒకపర్సనల్ అసిస్టెంటు, ఒక స్టెనోగ్రాఫరు, ఒక అప్పరు డివిజను గుమాస్తా ఉండవచ్చును. అయితే కొందరు మంత్రుల విషయంలో తమవద్ద పర్సనల్ అసిస్టెంటుస్థానే గెజెటెడ్ హోదాలో వుండే ప్రయివేటు సెక్రటరీని నియమించుకోటానికి అనుమతించడం జరిగింది.

సివిల్ సచివాలయం

ఎ.1 సాధారణ పరిపాలనాశాఖ

(ఓటుచేసినది రూ. *11,64,500*)

ప్రధాన కార్యదర్శి కార్యాలయం అంటే సాధారణ పరిపాలన శాఖకు సంబంధించిన అధికార సిబ్బంది; జీత భత్యాలు కంటింజెన్సీలు, టెలిఫోనుచార్జీలు

తదితర ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చు—ఇవి ఈ పద్దుక్రింది వేసిన రేటాయింపులలో చేరి వుంటాయి. రికార్డు పర్యవేక్షణ, రక్షణ, ఆర్కీవ్సు పరిపాలన, ఎన్నికలు వ్యవహారాల క్రమబద్ధీకరణకూ కార్య విధానాలకూ సంబంధించినవని, కాప్టీలోని న్యాయస్థానాలు, కలెక్టర్లు, ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులకు చెందిన ఉద్యోగ వివరాలు, శాంతి భద్రతలు, గార్డ్స్ రిజర్వ్ పోలీస్, తీరరాష్ట్రాల సుండలి, జాతీయ సమైక్యత, ప్రాంతీయ సంఘం, అధికార భాషలకు సంబంధించిన పని, అల్పసంఖ్యాక భాషాసంస్థల వారికి రక్షణలు—అనేవి సాధారణ పరిపాలనశాఖ ముఖ్యంగా నిర్వహించే పనులు.

సచివాలయంలోను, ఇతర కార్యాలయాలలోను రోజువారీగా జరిగే పనిని, వీటిలో అవసరమున్న ఆర్థికపద్ధతులనూ పరిశీలించి పని సామర్థ్యాన్ని, పని స్థాయిని పెంచడానికి సరైన సూచనలు చేయడం కోసం 1959లో వ్యవస్థీకరణ, విధానాల విభాగం ఏర్పాటైంది. గత సంవత్సరంలో ఈ విభాగం రాష్ట్రంలో అమలులోవున్న పింఛను పద్ధతులను పరిశీలించే కార్యక్రమాన్ని చేపట్టింది. దీనివల్ల తెలివిగా శాఖాధిపతులకు ఎక్కువ అధికారాలు ఇచ్చే విషయాన్ని పరిశీలనకు తీసుకోవడం కూడా జరుగుతున్నది.

1. పరిక్షేమాల, వాణిజ్యశాఖ డైరెక్టరు.
2. వ్యవసాయశాఖ డైరెక్టరు.
3. విద్యాశాఖ డైరెక్టరు.

ఈ సంవత్సరం సచివాలయ శాఖల సాలుసరి సమీక్ష కార్యక్రమం ఈ విభాగం సహాయంతో నిర్వహించబడుతున్నది.

వివిధ పరిపాలకశాఖలు సాధారణ పరిపాలన (సర్వీసుల) శాఖకు నిర్దేశించే సర్వీసు షైళ్ళను అసలు అవిభంగా నిర్దేశించడం అవసరమా అని తెలుసుకోవడం కోసం ఈ విభాగం ఆ షైళ్ళను పరిశీలించే పనికి పురక్రమించింది. ఈ పని జరుగుతున్నది. ప్రభుత్వం ఆమోదించిన రూపంలో పరిపాలనా సంస్కరణల సంఘం వారి సిఫారసులను అమలు పరచటానికికూడా ఈ విభాగం అవసరమైన చర్య తీసుకుంటున్నది.

ప్రజలతో ఉత్తర ప్రత్యుత్తరాలకు తెలుగును ఎక్కువగా ఉపయోగించడాని కి అన్నివిధాలా కృషి సాగుతున్నది. శాసన, వ్యాయ, పరిపాలనా సంబంధమైన

పారిభాషిక పదకోశం ముద్రణ పూర్తయింది. రాష్ట్రంలోని తాలూకా ఆఫీసులు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసులు అన్నింటికి ఈ పదకోశం ప్రతులు అందజేయ బడినై. చట్టాలు, నిబంధనావళులు మొదలైనవాటి తెలుగుపాఠాలను రాష్ట్రంలో ఉపయోగార్థం సిద్ధపరచే నిమిత్తం ఆధిక్యతా క్రమంలో వీటిని అనువదింప చేయ డానికి వుత్తరువులు జారి అయాయి. తాలూకా ఆఫీసులు మున్నగుచోట్ల వాడు కలో వున్న లేఖలు, మెమోలు మొదలైనవన్నీ వుండే చిన్నపుస్తకం ఒకదానిని ముద్రించడానికికూడా చర్య తీసుకోబడింది. తెలుగు సమానార్థకాలు చేర్చివున్న అధికార పదాలుగల పుస్తకమూ, తెలుగులో షార్టుహ్యాండు మాన్యయలూ, 'కీ'యున్నూ ప్రభుత్వ కార్యాలయాలలో సంస్థలలో ఉపయోగార్థం ముద్రింప బడుతున్నాయి. తెలుగు టైపురైటరు 'కీబోర్డు" కు తుదిరూపం ఇచ్చే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘంవారు చేసిన వివిధ సిఫార్సులను అమలు పరచటానికి సంబంధించిన పనినికూడా ఈ సాధారణ పరిపాలనశాఖ చూస్తున్నది.

అకామొడేషను కంట్రోలరు ఆఫీసు ఇంతవరకు సాధారణ పరిపాలన శాఖక్రిందే ఒక విడి ఆఫీసుగానే వుంటూ వుండేది. దానిని ఇప్పుడు ఈశాఖతో కలిపివేసి ప్రభుత్వ ఉపకార్యదర్శి (అకామొడేషను) అజమాయిషీతో వుంచడం జరిగింది. హైదరాబాదు నగరంలో ప్రభుత్వ వుద్యోగులు వుంటున్న ప్రభుత్వ ఇండ్లతప్పిల్లు దిగువ పొందుపరచబడినై —

ప్రదేశం	జూనియర్ ఆఫీసర్ 3వ రకపు [4 గదులు]	3వ రకపు [3 గదులు]	3వ రకపు [2 గదులు]	3వ రకపు [1 గది]	మొత్తం
1. మలక్‌పేట కాలనీ	—	168	604	180	952
2. ఎర్రమంజిల్ కాలనీ	30	64	240	86	420
3. పంజగుట్ట కాలనీ	70	40	52	70	232
4. దోమలగూడా కాలనీ (హౌసింగుబోర్డునుంచి తాత్కాలికంగా కొలుకు తీసుకున్నవి)	—	—	—	48	48
	100	272	896	384	1,652

ఇవే కాకుండా హౌసింగు బోర్డుకు చెందిన తక్కువ రాబడి వర్గాల వారికై వుద్దేశించిన 3రఇండ్లలో కూడా పరిభుత్వోద్యోగులు ఖాడుగ చెల్లించే పద్ధతిమీద వుంటున్నారు. ఈ ఇండ్లను బోర్డు అద్దె కొనుగోలు పద్ధతిమీద ఇతరులకు అమ్మింది. అందుచేత ఇప్పుడు నిర్మాణంలో వున్న ఇండ్లు పూర్తి అయిన వెంటనే వీటిని ఖాళీ చేయవలసి వుంటుంది.

ప్రభుత్వ ఇండ్ల కేటాయింపుకోసం 31-1-64 నాటి వెయిటింగు లిస్టులో వున్న ప్రభుత్వోద్యోగుల వివరాలు ఈ క్రింద ఇవ్వబడినై—

(ఎ) రూ. 800ల కన్నా ఎక్కువ జీతం వచ్చే సీనియర్ ఆఫీసర్లు...28

(బి) రూ. 400-800ల మధ్య జీతం పొందే సీనియర్ ఆఫీసర్లు ...108

(సి) రూ. 400ల కన్నా తక్కువ జీతం వచ్చే జూనియర్ ఆఫీసర్లూ, రూ. 230 అంతకు తక్కువ జీతం వచ్చే ఎన్. జి. ఓలు ... 511

(డి) రూ. 230ల కన్నా తక్కువ జీతంవచ్చే ఎన్.జి.ఓలు ... 2,674

(ఇ) చివరి తరగతి ఉద్యోగులు ... 1,350

కాలఛేరా, మలక్‌పేట, ఎర్రమంజిల్, సైఫాబాద్‌లలో దాదాపు 230 ఇండ్ల నిర్మాణం పూర్తి కావస్తున్నది ఇవి 31 3-64 తేదికి ముందే ప్రభుత్వోద్యోగులకు కేటాయింపుకోసం లభ్యం కాగలవు. మరో 200 ఇండ్ల నిర్మాణం ప్రారంభించబడుతున్నది చీఫ్ ఇంజనీరు వద్దనుంచి అందిన అంచనాలకు పరిపాలనా మంజూరు ఇవ్వవలసివుంది. బడ్జెటు అంచనాలలో వీటికోసం విధులు సమకూర్చినమీదట ఈ మంజూరు ఇవ్వబడుతుంది.

1960 ఆంధ్రప్రదేశ భవనాల (కౌలు, అద్దె తొలగింపు) కంట్రోలు చట్టం క్రిందకు వచ్చే ప్రయివేటు భవనాలను స్వాధీనం చేసుకోవడానికి అకామొడేషన్ కంట్రోలరు తగు చర్య తీసుకుంటున్నారు. ఈ చట్టంక్రింద ఇందుకై అధికారం పొందిన ఆఫీసరు ఈయనే. ఈ భవనాలను ప్రభుత్వోద్యోగులకు, ప్రభుత్వ ఆఫీసులకు కేటాయిస్తారు. 1963-64లో నివాసాలకు గాను 75 భవనాలు, ఆఫీసులకు గాను 40 భవనాలు కేటాయించడం జరిగింది. ప్రయివేటు ఇండ్ల విషయంలో నివాసాలకోసం 200 దరఖాస్తులూ, ఆఫీసులకోసం 185 దరఖాస్తులూ పెండిం

గులో వున్నాయి- ప్రభుత్వోద్యోగులకూ, ఆఫీసులకూ కేటాయింపు చేయడంకోసం సాధ్యమైనంత ఎక్కువగా ప్రయివేటు భవనాలను సంపాదించటానికి తగు కృషి జరుగుతున్నది.

కె. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషను

(చార్జి చేసినది రూ. 7,53,600)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను, రాజ్యాంగ చట్టంలోని నిబంధనల ప్రకారం ఏర్పాటైంది. ఇందులో చైర్మను, ముగ్గురుకు మించకుండా సభ్యులు ఇతర సిబ్బంది వుంటారు. రాజ్యాంగం ద్వారా తనకు అప్పగించిన కర్తవ్యాలన్నిటినీ యీ కమీషను నిర్వహిస్తుంది. ఆ కర్తవ్యాలేవంటే- సివిలు సర్వీసుల్లోను, సివిలు పదవుల్లోను నియామక పద్ధతులకు సంబంధించిన విషయాలు. ఆ సర్వీసుల్లోను, పదవుల్లోను నియామకాలు, ప్రమోషన్లు, ఒక సర్వీసు నుంచి మరొక సర్వీసుకు బదిలీలుచేసే విషయంలో పాటించవలసిన సూత్రాలను గురించీ, అట్టి నియామకాలు, ప్రమోషన్లు, బదిలీలకు అభ్యర్థుల అర్హతలను గురించీ సలహా లివ్వడం; రాజ్యాంగ చట్టంక్రింద చేసిన రెగ్యులేషను ద్వారా కమీషను యొక్క పరిధినుంచి మినహాయించిన మేరకుతప్ప-విజ్ఞప్తులు, అర్జీలు వగైరాలతో సహా ప్రభుత్వోద్యోగస్తులకు సంబంధించిన క్రమశిక్షణా విషయాలన్నిటిపైనా సలహా లివ్వడం. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషనుకూ, రాష్ట్రంలోని ఇతర ఉద్యోగ నియామక సంస్థలకూ కొన్ని సందర్భాలలో యీ కమీషను తోడ్పడుతుంది. ఈ కమీషను వుండడం ఎంతో అవసరమన్నది నిర్వివాదం.

ఎన్. క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు

(ఓటు చేసినది రూ. 57,700)

1947, అవినీతి విచారణ సంఘం చేసిన సిఫారసులను పురస్కరించుకొని అవిభక్త మదరాసు ప్రభుత్వం 1-1-1949 తేదీన క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలును ఏర్పాటు చేసింది. దీనిలో జిల్లా, సెషన్సు జడ్జీ కలిగివుండి, న్యాయ విచారణామాత్యం గా ఇద్దరు ఆఫీసర్లు ఉంటారు. ఈ ట్రిబ్యునలు ఆంధ్ర రాష్ట్రంలో గూడ ఉండేది. ప్రభుత్వోద్యోగులపై దుష్ప్రవర్తన ఆరోపణలను గురించీ అందుకు సంబంధించిన ఇతర విషయాలను గురించీ విచారణ జరపడానికి

ప్రభుత్వం క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలును ఏర్పాటు చేసేటందుకు 1960, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసు (క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు) చట్టంలో విబంధన ఉన్నది. మన రాష్ట్రంలోని ట్రిబ్యునలులో ఇప్పుడు జిల్లా, సెషన్సు జడ్జి హోదాగల ఒక చైర్మన్, ఒక సభ్యుడు ఉన్నారు. ఈ ట్రిబ్యునలు ఈ క్రింది కేసుల విషయంలో చర్య తీసుకొంటుంది—

1. నెలకు రూ. 150 అంతకెక్కువ వేతనం పొందే ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన, అవినీతికరమైన వ్యవహారాల కేసులు,

2. ట్రిబ్యునలు విచారణ చేయాలని ప్రభుత్వం భావించే ఏదైనా ఇతర కేసు లేదా, అట్టి తరగతి కేసులు,

అయితే జుడీషియలు శాఖలో ఏర్పడే కేసులు మాత్రం ఈ ట్రిబ్యునలుకు పంపబడవు

ఈ ట్రిబ్యునలు ఏర్పడ్డంవల్ల, ప్రభుత్వోద్యోగులపై తీవ్రమైన క్రమశిక్షణ విషయంలో శాఖాధిపతులే విచారణ జరపవలసినపని ఉండదు. దీనివల్ల విచారణ నిష్పక్షపాతంగా జరగడమే కాకుండా సమగ్రంగా కూడా ఉండడానికి వీలుంది. 1963లో ఈ ట్రిబ్యునలు 36 కేసుల విషయంలో విచారణ పూర్తిచేసి, తన నివేదికలను తగు చర్య నిమిత్తం ప్రభుత్వానికి పంపించింది ఇటువంటి ట్రిబ్యునలు లేని పక్షంలో నేరంచేసిన ఆఫీసర్లు శిక్షణ పొందకుండా తప్పించుకోడానికి అవకాశ ముండవచ్చు. ఎందుచేతనంటే శాఖాధిపతులకు పనిభారం అధికంగా ఉండడంచేత వారు జరిపే విచారణలో ఆలస్యం జరగవచ్చును లేదా ఆ విచారణలు సమగ్రంగా ఉండకపోవచ్చుకూడా. కాబట్టి ఈ ట్రిబ్యునలును కొనసాగించవలసిన అవసరం కనిపిస్తూనే వుంది. నిషా సంఘాన్ని నెలకొల్పే విషయంలో కూడా ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఎల్. అవినీతి నిరోధక శాఖ

(ఓటు చేసినది రూ. 9,41,100)

ఉద్యోగులలో అధికమవుతున్న అవినీతిని కట్టుదిట్టంగా అరికట్టి పరిపాలనా యంత్రాంగంలో నైతిక స్థాయిని పెంపొందించడానికై ఉద్దేశంతో అవినీతి నిరోధక శాఖను 1964వ సంవత్సరంలో ఒక ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడమైంది. దీనికి

పోలీసు శాఖతో ప్రమేయమేమీ ఉండదు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రత్యక్ష నియంత్రణ క్రింద వున్నదీశాఖ. ఈ శాఖ సిబ్బందిని వికేంద్రీకరించి ఆఫీసర్లను రేంజి జిల్లా స్థాయిలో నియమించడం జరిగింది. ప్రభుత్వమూ, శాఖాధిపతులూ పంపే కేసుల విషయంలో ఈ శాఖ దర్యాప్తు జరపడమే కాకుండా వివిధమార్గాల ద్వారా వచ్చిన సమాచారాన్ని స్వయంగా సేకరించి, ప్రాథమిక దర్యాప్తులు జరిపి, తరువాత తీసుకోవలసిన చర్య తీసుకొంటుంది. పన్నుగడపన్ని అవినీతిపరులైన ఆఫీసర్లను నేరంచేస్తూ వుండగానే పట్టుకోడానికి ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడ మనేది ఈ శాఖ జరిపే ప్రత్యేక కార్యక్రమం

అవినీతి నిర్మూలన విషయంలో శాఖాధిపతులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయడానికి వీలుగా ప్రతి శాఖకు సంబంధించిన ప్రభుత్వ కార్యదర్శి లేక సంయుక్త కార్యదర్శి, ఆ శాఖాధిపతి, నిజాయితీకి పేరుపొందిన క్రిందిస్థాయిలోని ఒకరిద్దరు ఆఫీసర్లతో శాఖకు సంబంధించిన అవినీతి నిరోధక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘాల కర్తవ్యాలు ఏవంటే—

(i) ఆయా శాఖల్లో అవినీతికి పాల్పడే పద్ధతిని గురించి లేదా అవినీతికి పాల్పడడానికి వీలుకల్పించే ఆయా శాఖలలోని కార్యవిధానాలను తెలుసుకోవడంలో అవినీతి నిరోధక శాఖకు తోడ్పడగ,

(ii) అవినీతికి పాల్పడడానికి అవకాశమున్న ముఖ్యమైన సందర్భాలను గురించి జాబితా తయారుచేయడం,

(iii) అవినీతికరమైన పద్ధతులను అవలంభించడానికి గల అవకాశాలను తగ్గించేటట్లు నియమావళిని కార్యవిధానాలను పరిశీలించివాటిలో తగు మార్పులు సూచించడం.

తగిన సాధారణమైన సమాచారం లభించినప్పుడల్లా అవినీతిపరులుగా పేరొందిన ఆఫీసర్లపై చర్య తీసుకొనే ఉద్దేశంతో వారినిగురించి ఈశాఖ సమాచారం సేకరిస్తుంది. 1962లో 140 మంది ప్రభుత్వోద్యోగులపై విచారణ జరుపబడగా 1963లో 186మందిపై విచారణలు జరుపబడ్డాయి. ఈ 186 కేసులలోను 70 కేసులు గెజిటెడు ఆఫీసర్లకు సంబంధించినవి 68 కేసులు నాన్‌గెజిటెడ్ ఆఫీసర్లకు సంబంధించినవి. మిగిలిన మూడు ఇతరులకు సంబంధించినవి వీటికి తోడుగా 1-1-63 నాటికి పెండింగులో వున్న 133 మామూలు విచారణలను కూడా ఈశాఖ

జరిపింది 117 కేసుల విషయంలో ఈశాఖ విచారణలు పూర్తిచేసి అంతిమ నివేదికలను పంపింది. ఇందులో 91 కేసుల విషయంలో అవినీతి ఆరోపణలు రుజువయ్యాయి, ఈ శాఖలో 1-1-63 నాటికి 104 ప్రాథమిక విచారణలు పెండింగులో వుండగా 1963లో కొత్తగా 177 కేసులు చేపట్టబడ్డాయి. 1963లో ప్రారంభించిన 177 ప్రాథమిక విచారణ కేసుల్లోను 135 కేసులను ఈశాఖే స్వయంగా చేపట్టింది మిగిలిన 42 కేసులు ప్రభుత్వం లేదా సంబంధించిన శాఖాధిపతుల కోరికపై ప్రారంభించడం జరిగింది. ఈశాఖ 156 కేసుల విషయంలో ప్రాథమిక విచారణ పూర్తిచేసింది. 64 కేసులలో తదుపరి మామూలు విచారణ జరిపే నిమిత్తం ఉత్తరవులకోసం ప్రభుత్వాన్ని మరియు లేక సంబంధించిన శాఖాధిపతులనుకోరడం జరిగింది మిగిలిన 8కేసుల విషయంలో తాము సేకరించిన సమాచారాన్ని ఆయా ఆఫీసర్లపై తదుపరి చర్య తీసుకోవడంకోసం సంబంధించిన శాఖలకు పంపించడం జరిగింది ప్రభుత్వోద్యోగులు ఆయా శాఖల వాహనాలను దుర్వినియోగం చేసిన కేసుల విషయంలో కూడా ఈశాఖే విచారణ జరుపుతూంది.

పన్నుగడ

అవినీతి నిరోధకశాఖ 1963లో గెజిటెడ్ ఆఫీసర్లపై 4, నాన్ గెజిటెడ్ ఆఫీసర్లపై 8—మొత్తం 12 మందిపై పన్నుగడ పన్నింది. 7 పన్నుగడల విషయంలో దర్యాప్తు పూర్తిచేయబడి సంబంధించిన ఆఫీసర్లపై తగుచర్య తీసికోవడానికిగాను ప్రభుత్వానికి అంతిమ నివేదికలను పంపించడం జరిగింది. పైన తెలిపిన కేసులకు సంబంధించి దొరికిన సాక్ష్యాన్నిబట్టి మూడింటి విషయంలో కోర్టులో క్రిమినల్ ప్రాసిక్యూషను జరపడానికి, మరి మూడింటి విషయంలో క్రమశిక్షణ వ్యవహారాలు ట్రిబ్యునలుచే విచారణ జరిపించడానికి మిగిలిన ఒక్క కేసు విషయంలో సంబంధించిన శాఖాపరంగా చర్యను తీసుకోవడానికి ఈ శాఖ సిఫారసు చేసింది.

1963 లో అవినీతి నేరాలపై 42 మంది ఆఫీసర్లకు ఈ దిగువ తెలిపిన విధంగా శిక్షలు విధింపబడ్డాయి—

శిక్ష స్వభావం	శిక్షపొందిన అధికారుల సంఖ్య		
	గెజిటెడ్	నాన్ గెజిటెడ్	మొత్తం
1. బర్తరఫు	3	5	6
2 సర్వీసునుంచి తొలగింపు	1	—	1
3. నిర్బంధ పదవి విరమణ	1	1	2
4 న్యాయస్థానాలలో జరిమానా, శిక్ష	—	3	3
5. సర్వీసునుండి డిశ్చార్జి	—	1	1
6. పదోన్నతినిలిపివేయడం, ఇంక్రిమెంట్లనాయిదా అభిశంసనలు మొదలైనటువంటి ఇతర శిక్షలు	14	13	27
మొత్తం	19	23	42

అవినీతికి పాల్పడే అవకాశాలను తగ్గించడానికిగాను, వివిధశాఖల్లో విస్తారంగా ప్రబలివున్న అవినీతిని గురించి పరిశోధన చేసి, తీవ్రమైన పరిశీలనలు జరపడానికిగూడ ఈ శాఖ ప్రయత్నిస్తున్నది దర్యాప్తులు శీఘ్రగతితో కొన సాగేటందుకు ఈ శాఖలో దర్యాప్తులు జరిపే సిబ్బందిని ఇటీవల కొద్దిగా పెంచరించడం జరిగింది. ఆ యా శాఖలలో పనిచేసే అధికారులమీద వచ్చే కేసుల దర్యాప్తు విషయంలోనూ, ఆ శాఖల్లో అనుసరింపబడుతూవున్న పరిపాలన, ఆర్థిక విధానాలలో గల ఏవైనా లోపాలను కనుగొనడంలోనూ తోడ్పడ్డానికి వీలుగా యితర శాఖలనుంచి ఈ శాఖకు కొంతమంది అధికారులను తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అందువల్ల పి. డబ్ల్యు డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ డైరెక్టరుగా నియమించడం జరిగింది.

1960 నవంబరులో ఢిల్లీలో జరిగిన ఎస్ పి ఇ రాష్ట్రాలకు చెందిన అవినీతి నిరోధక శాఖ అధికారుల సమావేశం, అవినీతి నిరోధక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. అవినీతిని అరికట్టటానికి, నిర్మూలించడానికి సంబంధించిన చర్యలను కట్టు దిట్టంగా అమలుపరచేటందుకు సమర్థవంతమైన అవినీతి నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆ ఉపసంఘం సిఫారసు చేసింది. సమర్థవంతమైనటువంటి,

విశ్వసనీయమైనటువంటి అవినీతి నిరోధక శాఖ నొకదానిని ప్రతి రాష్ట్రంలోను స్థాపించాలని భారత ప్రభుత్వంకూడ సూచించింది.

యు. సమాచార, పౌరసంబంధాల శాఖ

(పోటు చేసినది రూ. *35,99,300*

సూత్రంగా ఈ శాఖ కర్తవ్యాలు రెండు విధాలు అవి ఏమిటంటే— (1) ప్రజలు సానుభూతితో సమస్యలను అవగాహన చేసుకొనేట్లు చేయుడానికై ప్రభుత్వానికి సంబంధించిన విధానాలను, కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వుండడం, (11) ప్రభుత్వ విధానాలు ప్రజాభిప్రాయానికి సాధ్యమైనంత అనుగుణంగా వుండేటట్లు చూడడానికై ప్రభుత్వ విధానాలు, వాటి అమలు పట్ల ప్రజలభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తూ వుండడం, స్థూలంగా చెప్పాలంటే ఈ శాఖ కార్యకలాపాలు— దృశ్య, శ్రవణ సాధనాలద్వారా జరుగుతూ వుంటాయి. అంటే పత్రికలు, రేడియో, రంగస్థలం, సినిమా, ఉపన్యాసాలు, ప్రదర్శనలు మొదలైనవి

ఈ శాఖ 'ఆంధ్రప్రదేశ్' అనే మాసపత్రికను నాలుగు భాషలలో అంటే ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో ప్రచురిస్తూ వుంది. ఈ పత్రికలకు 20,000 పైగా సర్క్యులేషను వుంది తెలుగుపత్రిక సర్క్యులేషను 14,000 పైగా వుంది మనదేశంలో ఎక్కువ సర్క్యులేషను గల అధికార పత్రికల్లో ఇది ఒకటి. రాజధాని నగరంలో ప్రతిరోజు జరిగే కార్యక్రమాన్ని వివరిస్తూ ఈ శాఖ ఒక కరపత్రాన్ని ప్రచురిస్తూ వున్నది. అందరికీ తెలియవలసివున్న వివిధ అంశాలమీద (అవసరమైనప్పుడెల్లా) అనేక ప్రత్యేక ప్రచురణలనుకూడా ఈ శాఖ ప్రచురిస్తూ వుంది. 1964 జనవరి లగాయతూ ఈ శాఖ "గ్రామవాణి" అనే త్రైమాసిక పత్రికనుకూడా ప్రచురించడం ప్రారంభించింది. గ్రామస్థుల రేడియో గోష్ఠులకు సంబంధించి వుంటుంది. ఈ పత్రిక పల్లెల్లోను, పట్నాల్లోను స్త్రీలు, పిల్లలు ప్రారంభించే రేడియో శ్రోతల సంఘాలకు ఈ పత్రికలు పంపబడతాయి.

ప్రభుత్వం యిచ్చే వార్తలన్నిటినీ ఈశాఖద్వారానే పత్రికలకు అందజేయడం జరుగుతూంది. ఈ శాఖ పత్రికావిలేఖరుల సమావేశాలను కూడా ఏర్పాటు చేస్తుంది వివిధ విషయాలపైన ముఖ్యంగా వివిధరంగాలలో ప్రభుత్వం సాధించిన విజయాలపైన వార్తాపత్రికలలో వ్యాసాలు, రచనలు, ఫొటోలు ప్రచురించ

డానికి కూడా ఈ శాఖ ఏర్పాటు చేస్తుంది. ఈ సంవత్సరంలో ఈ శాఖలో రిఫరెన్సు, రీసెర్చి సెక్షను కూడా నెలకొల్పడం జరిగింది. ప్రభుత్వానికి పత్రికల వారికి ఉపయోగపడే నిమిత్తం రిఫరెన్సుకు, రీసర్చికి పనికివచ్చే గ్రంథాలను సేకరించడం ఈ సెక్షను ముఖ్యకర్తవ్యం. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ముఖ్యమైన కార్యక్రమాలకు సంబంధించిన సంక్షిప్త వార్తలు విలేఖరులకు, పత్రికా సంపాదకులకు, ప్రభుత్వోద్యోగులకు పంపబడుతూ వున్నాయి. దీనికితోడు పత్రికల ఉపయోగార్థం, ఈ సెక్షను బ్యాక్‌గ్రౌండర్లను, ప్రత్యేక వ్యాసాలను అందచేస్తుంది. రాజధాని నగరంలో రాష్ట్ర సమాచారకేంద్రం, గ్రంథాలయం ఉన్నాయి. రోజుకు సుమారు 300 మంది ఇక్కడికి వస్తుంటారు. విజయవాడలో మరో సమాచారకేంద్రం ఈ సంవత్సరం నెలకొల్పబడుతుంది. ఈ రెండు కేంద్రాలకు కూడా భారతప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తున్నది అదిలాబాదు, కర్నూలు జిల్లాలలో మినహా అన్ని జిల్లాలలోను జిల్లా సమాచార కేంద్రాలు పనిచేస్తూ ఉన్నాయి. ఈ రెండు జిల్లాలలో కూడా ఈ యేడాది సమాచార కేంద్రాలు నెలకొల్పబడతాయి.

ఫిల్ముల నిర్మాణం

ఈ శాఖ ఏటా కొన్ని డాక్యుమెంటరీలను నిర్మిస్తున్నది. వాటిలో కొన్నిటిని సొంత ఖర్చుపైనా, మరికొన్నిటిని ఫిలింస్ డివిజనూ, ఈ శాఖాఖర్చును పంచుకొనే పద్ధతిమీదా నిర్మిస్తున్నది. ఈ ఫిల్ములన్నిటిని రాష్ట్రమంతటా గల థియేటర్లలో మామూలు చిత్రాలతోపాటు ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి.

ఈ సంవత్సరం "గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం"పై ఒక ఫిలిం నిర్మించబడింది. అది 1964 ఏప్రిలులోగా రాష్ట్రంలో గల థియేటర్లన్నిటిలోను ప్రదర్శించబడుతుంది. నల్గొండ, నెల్లూరు, చిత్తూరు, ఖమ్మం వరంగల్లు జిల్లాలను గురించి ఐదు డాక్యుమెంటరీలు నిర్మాణంలో వున్నాయి. ఖర్చును పంచుకొనే ప్రాతిపదికపై జిల్లాపరిషత్తుల సహకారంతో ఈ డాక్యుమెంటరీలు నిర్మించబడుతున్నాయి 1964–65 లో ఆరు డాక్యుమెంటరీలను నిర్మించాలని సంకల్పం.

భారత ప్రభుత్వం 'తూచిపూడి' నాట్య సాంప్రదాయంపై రంగుల్లో ఒక డాక్యుమెంటరీ చిత్ర నిర్మాణానికి ఉపక్రమించింది. తీసికయ్యే వ్యయంలో

భారత ప్రభుత్వం సగం, రాష్ట్ర ప్రభుత్వం సగం భరిస్తాయి. దీని నిర్మాణం 1964–65లో పూర్తికాగలదని ఆశింపబడుతున్నది.

సినిమా పరిశ్రమకు ప్రోత్సాహం

మన రాష్ట్రంలో సినిమా పరిశ్రమకు ప్రోత్సాహం ఇవ్వటం అవసరమని ప్రభుత్వం కొంతకాలంగా భావిస్తున్నది. మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసులను పురస్కరించుకొని, ప్రభుత్వం, ఈ క్రింది నిర్ణయాలు చేసింది—

1 ఆమోదయోగ్యమైన పూచీపై శ్రీ నారధీ స్టూడియోస్ వారికి 2 1/2 లక్షల రూపాయల అప్పు ఇవ్వబడుతుంది. ఐదు సాలుసరి సమాన వాయిదాలలో ఈ అప్పును తీర్చవలసి వుంటుంది. దీనికిగాను మొదటి సంవత్సరం వడ్డీ ఏమీ వుండదు మిగతా సంవత్సరాలకు సాలీనా 5 1/2 % చొప్పున వడ్డీ చెల్లించవలసి వుంటుంది.

2. ఒక్కొక్కదానికీ ఐదులక్షల రూపాయల చొప్పున రెండు క్రొత్త స్టూడియోలకు అప్పు ఇవ్వబడుతుంది. ఈ అప్పు మొదటి రెండు సంవత్సరాల తరువాత పది అర్ధసంవత్సరం వాయిదాలలో తిరిగి రాబట్టుకోబడుతుంది. దీనికిగాను మొదటి రెండు సంవత్సరాలకు వడ్డీ ఏమీవుండదు. ఆ తరువాతి సంవత్సరాలకు 5 1/2% చొప్పున వడ్డీ వుంటుంది.

3 ఖరీదు చెల్లించే పద్ధతిమీద సినిమా పరిశ్రమ వుపయోగార్థం రెండు వందల ఎకరాల స్థలం సేకరించబడుతుంది.

4. దేశభక్తిని. ప్రబోధించే యితివృత్తం కలది కావడంచేత "పదండి ముందుకు" అనే చిత్రం నిర్మాతకు రూ. 50,000 ల మొత్తం గ్రాంటుగా యివ్వ బడుతుంది.

5. ఈ క్రింది రకాల చిత్రాలలో ఉత్తమ చిత్రాలకు పటా బహుమతు లివ్వ బడతాయి .—

1 కథా చిత్రాలు, 2. డాక్యుమెంటరీ చిత్రాలు, 3. బాలల చిత్రాలు, 4. విద్యా విషయిక చిత్రాలు ఈ బహుమతు లన్నిటికి అర్హ్యత

మొత్తం వ్యయం సాలుకు రూ. 50,000 లకు మించదు. ఈ పథకం శాశ్వతంగా కొనసాగుతుంది.

6. వచ్చే రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో నిర్మాణమయ్యే యోగ్యమైన చిత్రాలకు ఒక్కొక్కదానికి రూ. 50,000 ల చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతుంది.

ఈ పై నిర్ణయాలను అమలు జరపడంతో హైదరాబాదులో సినిమా పరిశ్రమ సర్వతోముఖాభివృద్ధి చెందగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది.

పర్యటనత్వం

రాష్ట్రంలో పర్యటనత్వాన్ని పెంపొందించే బాధ్యతనుకూడ ఈ శాఖే నిర్వహిస్తున్నది. విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే ఈ పర్యటనత్వ అభివృద్ధికి భారత ప్రభుత్వం అధిక ప్రాధాన్యాన్నిస్తున్నది. పర్యాటకులకు విశ్రాంతి గృహాలను ఏర్పాటుచేసే నిమిత్తం రెండవ ప్రణాళికలో రూ. 7 88 లక్షలు, మూడవ ప్రణాళికలలో రూ. 14.50 లక్షలు కేటాయించడం జరిగింది. కేంద్రప్రభుత్వం మరింత ద్రవ్యసహాయం చేయడానికి సంసిద్ధంగా వున్నందువల్ల మొదట అనుకొన్న పథకాలలో కొన్నిటిని విరమించి మరింత ప్రాముఖ్యం గల పథకాలను చేపట్టడం ద్వారా కొన్ని సర్దుబాట్లుచేయ సంకల్పించబడింది. ఉస్మాన్ సాగర్ వద్ద పర్యాటకులకు, విహార యాత్రికులకు సదుపాయాలు కల్పించే పథకం ఈ సంవత్సరం పూర్తిఅయింది. ఉస్మాన్‌సాగర్‌లో విహారంకోసం రూ. 20 000ల వ్యయంతో రెండు మోటారుబోట్లు ఇటీవలే ఏర్పాటు చేయబడ్డాయి. ఆధునిక సౌకర్యాలుగల మనోరమ బస్సు వారానికి ఆరుసార్లు నగరంలోని ముఖ్యస్థలాలను పర్యాటకులకు చూపుతుంది. వారానికి ఒకసారి నాగార్జునసాగర్‌కు తీసుకు వెడుతుంది. పర్యాటకులకు సమాచారం అందచేయడంకోసం రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగ విభజించడం జరిగింది. ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క ప్రాంతీయ పర్యటన సమాచార కేంద్రం ఏర్పాటు చేయబడింది. వరంగల్లు, తిరుపతి, విశాఖపట్టణాలలో ఈ కేంద్రాలు వున్నాయి. రాజధానిలో కూడా ఒక పర్యటన సమాచార కేంద్రం వున్నది. ఇది రాజధానిని సందర్శించేవారికి కావలసిన సదుపాయాలు సమకూర్చి తగు సహాయం అందజేస్తుంది.

జాతీయ రక్షణ

రక్షణ ప్రచార కార్యక్రమాన్ని కూడ ఈ శాఖే నిర్వహిస్తున్నది. రక్షణ ప్రచార ప్రకటనలకు తమ పత్రికల్లో ఉచితంగా చోటు ఇవ్వవలసిందిగా పత్రికల వారిని కోరడం జరిగింది. స్థానిక పత్రికలు 1962 లో నెలకు నాలుగు వందల అంగుళాల చొప్పున స్థలాన్ని ఉచితంగా ఇచ్చాయి. కొన్ని బయటి పత్రికలు కూడ రక్షణ ప్రచార ప్రకటనలకు మామూలుగా వారు తీసుకునే చార్జీలో సగమే తీసుకోవడానికి అంగీకరించాయి జాతీయ రక్షణనిధికి నిధులకోసం ఈ శాఖ అనేక ప్రకటనలను జారీచేసింది జాతీయ అత్యవసర పరిస్థితిపై పాటలు, నాటకాలు వ్రాసే రచయితలను ఈ శాఖ ప్రోత్సహించింది. జాతీయ అత్యవసర పరిస్థితికి సంబంధించిన నాటకాలను ప్రదర్శించడానికిగాను స్థానికంగా వుండే నాటక సమాజాలకు జిల్లాలనుండి వచ్చే బృందాలకు ప్రతిఫలం ఇచ్చేందుకు ప్రత్యేక మంజూరీ ఇవ్వబడింది నాటక బృందాలు మున్నగువారు ఇవ్వజూపిన కార్యక్రమాలను వినియోగించుకోవడం కోసం ప్రత్యేకంగా ఒక పథకం రూపొందించ బడింది ఈ పథకంక్రింద రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి తద్వారా జాతీయ రక్షణనిధికి లక్ష రూపాయలకు పైగా వసూలయింది. సుప్రసిద్ధ రచయితలు దేశరక్షణ ఇతి వృత్తంగా రచించిన నండేమాతరం, అగ్గిగుండెలు, సరిహద్దు సమరం, త్యాగభూమి అన్న నాలుగు నాటకాలు, శంఖారావం, రణభేరి అనే రెండు గేయ సంపుటాలు, పాంచజన్యం, కనువిప్పు, చైనాద్రోహం. వీరభారత్ అనే నాలుగు బుర్రకథలు ప్రచురింపబడి రాష్ట్రంలో విస్తారంగా పంపిణీ చేయబడ్డాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో, ప్రచారసంఘం యొక్క నన్నిహిత సహకారంతో ఈ శాఖ పనిచేస్తున్నది

పౌరరక్షణ శిక్షణసంస్థ

(ఓటు చేయబడినది రూ. 1,09,900)

దాడికి లోనుకాగల పట్టణాలలో పౌర రక్షణ చర్యలను అమలు జరప డానికి అవసరమయ్యే ఖర్చుకోసం 1964–65 బడ్జెటు అంచనాలలో, విమాన దాడుల మొదలు జాగ్రత్త చర్యలకు, నిర్మాణాత్మక నామమాత్రంగా వంద రూపాయల గ్రాంటు కేటాయించబడింది.

పౌర రక్షణ సర్వీసుల్లో నియమించడానికి కావలసిన పౌరరక్షణ సిబ్బందికీ, ప్రకృతి వైపరీత్యాలవల్ల ఏర్పడే పరిస్థితులలో అత్యవసర సహాయ చర్యలు తీసుకోవడం కోసం అధికారులకూ, ఉద్యోగులకూ, అత్యవసర పరిస్థితి దృష్ట్యా పౌరరక్షణ చర్యలలో పాల్గొనే వాలంటీర్లకూ శిక్షణ యిచ్చేనిమిత్తం హైదరాబాదులో పౌరరక్షణ శిక్షణ సంస్థ అనే పేరుతో ఒక క్రొత్త సంస్థను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం మంజూరి యిచ్చింది [10 4.1963 తేదీగల యం.యస్ నెం. 439 జి ఏ (ఎస్. సి. బి.) జి ఓ చూడండి]. ఈ సంస్థకు అడిషనల్ పోలీసు ఇన్స్పెక్టరు జనరలును ప్రిన్సిపాలుగా నియమించడం జరిగింది ఆయన తన మామూలు పనులకు తోడు ఈ బాధ్యతను అదనంగా నిర్వహిస్తారు. వైస్ ప్రిన్సిపాలునూ, అన్నిమాపకం, రక్షణ కార్యకలాపాలు లెక్చరరును నియమించడం కూడా జరిగింది. ఈ సంస్థకు అనువైన భవనం లభ్యం కాలేదు. సోమాజీగూడలో వున్న 'లాల్ బాగు' అనే భవనపు యజమానితో సంప్రదించిన మీదట ఆ భవనాన్ని ఈ సంస్థకుగాను తీసుకోవడం జరిగింది. ఈ భవనంలోని క్రింది భాగం ఇంకా వ్యవసాయశాఖ డైరెక్టరు ఆక్రమణలోనే వుంది. ఈ సంస్థ శిక్షణ తరగతులు నడుపుకోగలిందులకు క్రింది భాగాన్నికూడా ఖాళీచేసి తమ కార్యాలయాన్ని వేరొకచోటు ఏర్పాటు చేసుకోవలసిందని వారిని కోరటం జరిగింది అవసరమైన సరంజామా కొనడం జరుగుతున్నది. శిక్షణ తరగతులు ఈ నెలనుంచి ప్రారంభమవుతాయి. సచివాలయ శాఖలతో సంప్రదిస్తూ శిక్షణపొందే అభ్యర్థుల మొదటి బృందం ఎంపిక జరుగుతున్నది ఉత్తరువులు త్వరలో జారీచేయబడతాయి.

విస్తృత బలవర్ధకాహార కార్యక్రమం

అంతర్జాతీయ శిశుసంక్షేమనిధి, ఆహార వ్యవసాయ సంస్థ డి హెచ్. ఓ. ల సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1960–61 నుంచి విస్తృత బలవర్ధకాహార కార్యక్రమం అనే పథకాన్ని అమలుజరుపుతున్నది. గ్రామం, గృహాలు, పాఠశాల ఈ మూడు స్థాయిలలోను కోళ్ళు, గ్రుడ్లు, చేపలు, పండ్లు, కూరగాయలు మొదలైన బలవర్ధకాహార పదార్థాల ఉత్పత్తినీ, వాడకాన్ని అధికం చేయడమే ఈ పథకం ముఖ్యోద్దేశం. ఈ పథకాన్ని గురించి ప్రజలకు తెలియపర్చే బాధ్యత సమాచార, పౌరసంబంధాలశాఖ డైరెక్టరు వహిస్తున్నారు. ఫిల్ములు, ప్రచురణలు, ప్రదర్శనలు, పోస్టర్లు, ఈ కార్యక్రమ సాధనాలుగా వినియోగించుకోబడుతున్నాయి. చేపలు, కూరగాయలు, కోళ్ళు, గుడ్లయొక్క

ఆహార విలువల గురించి, గ్రామాలలో వాటిని ఉత్పత్తిచేసే సాంకేతిక విధానాలను గురించి మూడు చిత్రాలను నిర్మించి, ఎంపికచేసిన గ్రామాలన్నిటిలోను ప్రదర్శించడం జరిగింది. ఈ పథకపు వివరాలను, దీనిని విజయవంతంగా అమలు జరుపడంలో ప్రజలు ఉద్యోగులు వహించవలసిన బాధ్యతలను వివరిస్తూ రెండు చిన్న పుస్తకాలు ఒకటి ఇంగ్లీషులోను ఒకటి తెలుగులోను-తయారు చేయబడ్డాయి. ఆకుకూరలను గురించి, పాలు, పాల ఉత్పత్తులను గురించి రెండు పోస్టర్లు ముద్రణలో వున్నాయి. త్వరలోనే అవి విడుదల చేయబడతాయి.

బుర్రకథ దళాలు

బుర్రకథ దళాలు జిల్లాలో పని చేస్తున్నాయి. మన రాష్ట్రానికి ప్రత్యేక ప్రాముఖ్యమిస్తూ, దేశంలో జరిగే ప్రణాళికా ప్రగతిని, రక్షణ కృషిని వివరించే గాథలను ఈ బుర్రకథ దళాలు ప్రచారం చేస్తాయి.

ప్రదర్శనలు

సమాచార పౌరసంబంధాల శాఖ జిల్లా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నది అఖిల భారత స్థాయిలో జరిగే ప్రదర్శనలలో కూడ పాల్గొంటున్నది.

రాజధానిలో సంచార ప్రదర్శన యూనిట్లు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా స్థాయిలోను, గ్రామాలలోను ప్రదర్శనలను ఏర్పాటుచేసే విమిత్తం జిల్లాలలోని పౌర సంబంధాల అధికారులకు యూనిట్లు పంపబడుతున్నాయి. అత్యవసర పరిస్థితి సందర్భంగా కొనసాగించవలసిన ప్రణాళికా పథకాలకు ప్రాధాన్యమిస్తూ రక్షణ సన్నద్ధతను గూర్చి ప్రత్యేక ప్రదర్శన యూనిట్లు తయారు చేయబడ్డాయి. రాష్ట్రమంతటా అవి విరివిగా ప్రదర్శించబడ్డాయి. జిల్లా ప్రదర్శన యూనిట్లను మరింత పటిష్ఠంచేసి, రక్షణ సందేశాన్ని రాష్ట్రమంతటికీ అందించటంకోసం ప్రదర్శనలు తరచుగా నిర్వహించడానికి సంకల్పించబడింది.

సమిష్టి రేడియోలు

రాష్ట్ర మంతటా గ్రామాలలో కమ్యూనిటీ సెట్లు ఏర్పాటు చేయబడ్డాయి. వాటిని సమాచార, పౌర సంబంధాల శాఖ నిర్వహిస్తున్నది. ఆంధ్ర ప్రాంతంలో

1953 నాటికి 1,00 రేడియో సెట్లు ఉండేవి. తెలంగాణా ప్రాంతంలో 1956 నవంబరు నాటికి 68 సెట్లు ఉండేవి.

రెండవ ప్రణాళిక కాలంలో ఈ శాఖ రాష్ట్రంలో కేంద్ర సబ్సిడీ పథకం క్రింద 7000 కమ్యూనిటీ రేడియో సెట్లను ఏర్పాటు చేసింది రాష్ట్ర సబ్సిడీ పథకం క్రింద మరో అయిదువందల సెట్లుకూడా ఏర్పాటు చేయబడ్డాయి. ప్రస్తుతం మన రాష్ట్రమందలి గ్రామాలలో ఈ శాఖ పదివేల సెట్లను నిర్వహిస్తున్నది.

మూడవ ప్రణాళికా కాలంలో ఐదువేల కమ్యూనిటీ రేడియో సెట్లను ఏర్పాటు చేయడమన్నది లక్ష్యం కాగా 1961–64 సంవత్సరాలు మధ్య భారత ప్రభుత్వం 2075 సెట్లను సరఫరా చేసింది. 1963–64 లో 3,500 సెట్లను, రానున్న రెండు సంవత్సరాలకు ఎనిమిదివేల సెట్లను భారత ప్రభుత్వంవారు అందజేస్తామన్నారు. అప్పుడు మూడవ ప్రణాళికలో మొత్తంమీద 13,450 సెట్లు ఇచ్చినట్లవుతుంది. 1963–64, 1964–65 సంవత్సరంలో ఏర్పాటుచేసే సెట్లు ట్రాన్సిస్టర్లయివుంటాయి.

1–4–1964 నుంచి రేడియో సెట్టు కరెంటుదైనా, బ్యాటరీదైనా దాని నిర్వహణ ఖర్చును ఆంధ్రప్రాంతంలో 90 రూపాయలకు, తెలంగాణాప్రాంతంలో 75 రూపాయలు తగ్గించాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

పంచాయితీసమితి బ్లాకుల్లోను, పాఠశాలల్లోను, ప్రభుత్వ సంస్థల్లోను వున్న దృశ్య, శ్రవణ పరికరాల నిర్వహణ బాధ్యతకూడ ఈ శాఖే నిర్వహిస్తున్నది.

హెచ్. టి. గవర్నమెంటు హౌసు, గవర్నమెంటు గ్యారేజి

(ఖర్చు చేసినది రూ. 4,88,900)

గవర్నమెంటు హౌసుశాఖ అజమాయిషీక్రింద హైదరాబాదులో రెండు అతిథి గృహాలున్నాయి. అవి లేక్‌వ్యూ, దిల్‌కుషా అతిథి గృహాలు. రాష్ట్రాన్ని సందర్శించే ప్రభుత్వ అతిథులకు, ఇతర ప్రముఖులకు ఇక్కడ వున్నంతకాలం వసతి, రాకపోకల సౌకర్యాలు మొదలైనవి కల్పించబడతాయి. ఈ అతిథి గృహాలలో వుంచిన కార్లకు కావలసిన పెట్రోలుకు, ఆయిలుకు అయ్యే ఖర్చు ఈ పద్దుక్రిందకే వస్తుంది. మంత్రుల నివాసగృహాలలో సరంజామా ఏర్పాటుకు ప్రభుత్వ ఉత్సవాలకు అయ్యే వ్యయం యావత్తూ ఈ పద్దుక్రిందే వ్రాయబడు

తుంది అత్యంత ప్రముఖవ్యక్తుల సందర్శన సందర్భంగా అయ్యే వ్యయంకూడా ఈ పద్దుక్రింద నే వ్రాయబడుతుంది.

ఏ. III. క్రొత్తఢిల్లీలో ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ఏజెంటు

కేంద్ర ప్రభుత్వంనుంచి రాష్ట్రానికి సాధ్యమైనంత గరిష్ట ప్రయోజనం చేకూర్చడంకోసం ఆంధ్రప్రదేశ ప్రభుత్వం ఒక సీనియరు ఐ. ఏ. ఎస్. అధికారిని క్రొత్తఢిల్లీలో తన ఏజెంటుగా నియమించింది మన ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యవిషయాలన్నింటిని గమనిస్తుండడం, మన ప్రభుత్వం ప్రారంభించిన ముఖ్యమైన పనుల విషయంలో తదుపరి చర్యతీసుకోవడం, అధిక ప్రాధాన్యంగల పరిణామాల గురించి ముఖ్యంగా ప్రణాళికకు సంబంధించిన అంశాలను గురించి ముఖ్యమైన విదేశీ సాంకేతిక బృందాల రాక గురించి ప్రభుత్వానికి సీనియరు అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుండడం ఈ ఏజెంటు కర్తవ్యాలు ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ఏజెంటుకుగాను 1964—65 బడ్జెటు అంచనాలలో రూ. 60,000 ల మొత్తం కేటాయించబడింది ఆ కేటాయింపు వివరాలు ఈ క్రింద తెలుపబడింది.—

		రూపాయలు
1	ఏజెంటు జీతం	24,600
2.	సిబ్బంది వేతనం	14,500
3.	భత్యాలు అంటే ప్రయాణభత్యం, కరువుభత్యం ఇతర భత్యాలు ...	9,600
4.	కంటింజెన్సీలు ...	11,300
	మొత్తం ...	60,000

కాసు బ్రహ్మానందరెడ్డి
ముఖ్యమంత్రి

Issued on 25-9-1964

Volume : VI

No. 2